జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 313 విశాఖపట్నం | సోమవారం 10 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00

# గండికోటకు ప్రపంచ ప్రఖ్యాతి

## ఒబెరారు హొటల్స్ భూమిపూజలో ముఖ్యమంత్రి జగన్

## వర్చువల్‌గా విశాఖ, తిరుపతిలోనూ ఒబెరారు హొటళ్లకు శంకుస్థాపన

## 15న కడప ఉక్కు పరిశ్రమకు పర్యావరణ శాఖ క్లియరెన్స్




జమ్మలమడుగు రూరల్ : గ్రాండ్ కెన్యాన్ ఆఫ్ ఇండియాగా పిలిచే గండికోటను ఒబెరారు సెవెన్ స్టార్ హొటల్స్ ద్వారా ఇక ప్రపంచానికి పరిచయం చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం జమ్మలమడుగు, పులివెందులలో ఆయన పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. జమ్మలమడుగు మండలం గండికోటలో ఒబెరారు హొటల్ నిర్మాణానికి ఒబెరారు గ్రూపు సిఇఒ విక్రమ్‌సింగ్ ఒబెరారుతో కలిసి ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. అనంతరం గండికోట, తిరుపతి, విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం అన్నవరంలో కూడా ఒబెరారు గ్రూపు నిర్మించే 7 స్టార్ సౌకర్యాల లగ్జరీ రిసార్ట్స్ నిర్మాణాలకు వర్చువల్‌గా శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జగన్ మాట్లాడుతూ సూపర్ లగ్జరీ రిసార్ట్స్ ఇక్కడికి రానుండడంతో గండికోట గ్లోబల్ మ్యాప్‌లోకి వెళుతుందన్నారు. ఇలాంటి మరో రిసార్ట్స్‌కు ఇక్కడ త్వరలో శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు. వీటిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 500 మందికి ఉపాధి లభించనుందని పేర్కొన్నారు. జిందాల్ ఆధ్వర్యాన జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం వద్ద ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఈ ఏడాదే శంకుస్థాపన చేశామని, పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ నెల 15న పర్యావరణ శాఖ నుంచి క్లియరెన్స్ రానుందని, ఆ తర్వాత నుంచి పనులు మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ఒబెరారు గ్రూపు సిఇఒ విక్రమ్‌సింగ్ ఒబెరారు మాట్లాడుతూ గండికోట, తిరుపతి, విశాఖలో చేపట్టిన హొటళ్ల నిర్మాణాలను 2025 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో చాలాచోట్ల పర్యాటక అభివృద్ధికి, రిసార్ట్స్ నెలకొల్పడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి మాట్లాడుతూ గండికోటతోపాటు పోలవరాన్ని కూడా పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా మాట్లాడుతూ విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో పలు ఒప్పందాలు కుదిరాయని, వీటివల్ల 40 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయని అన్నారు. టూరిజం డెవలమెంట్ కార్పొరేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ భార్గవ్ మాట్లాడుతూ పర్యాటకంలో రాష్ట్ర జిడిపి 7.2 శాతం ఉందని, దీనిని 9.10 శాతానికి తీసుకుపోయేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కడప ఎంపి అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రసంగించారు. ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, ఎపిటిడిసి చైర్మన్ వరప్రసాద్, ఒబెరారు గ్రూప్ పిసిఒ ప్రెసిడెంట్ శంకర్, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు పాల్గన్నారు.

# ఉత్తరాదిని ముంచెత్తుతున్న భారీ వర్షాలు

# 15 మంది మృతి

## హిమాచల్‌లో కొట్టుకునిపోయిన దుకాణాలు, కార్లు

## ఢిల్లీలో 41 ఏళ్ల తరువాత రికార్డు స్థాయి వర్షపాతం

## జమ్ముకాశ్మీర్, ఉత్తరాఖండ్, హర్యానాల్లోన కుండపోత



న్యూఢిల్లీ : ఉత్తర భారతదేశాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. శుక్ర, శనివారాలతో పాటు ఆదివారం కూడా ఉత్తరాదిలో అనేక ప్రాంతాలను భారీ వర్షాలు ముంచెత్తాయి. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. భారీ వర్షాలకు ఆదివారానికి గత 24 గంటల్లో 15 మంది మరణించారు. అత్యధికంగా హిమాచల్ ప్రదేశ్‌లో తొమ్మిది మంది మృతి చెందారు. ఈ రాష్ట్రంలో వరదల ఉధృతి తీవ్రంగా ఉంది. వరద నీటికి అనేక దుకాణాలు, కార్లు కొట్టుకునిపోయాయి. ఇక దేశరాజధాని ఢిల్లీలో 41 ఏళ్ల రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదయింది. జమ్ముకాశ్మీర్, ఉత్తరాఖండ్, హర్యానా రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఢిల్లీ, పరిసర ప్రాంతాలను భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. ఇక్కడ 41 ఏళ్ల రికార్డు స్థాయిలో ఒక్క రోజు వర్షపాతం నమోదయింది. ఆదివారం ఉదయం 8:30 గంటల సమయానికి గత 24 గంటల వ్యవధిలో ఢిల్లీలో 153 మీమీ వర్షపాతం నమోదయింది. 1982 నుంచి ఒక రోజు వర్షపాతం విషయంలో ఇదే అత్యధికమని అధికారులు తెలిపారు. 1982 జులై 25న 24 గంటల వ్యవధిలో 169.9 మీమీ వర్షపాతం కురిసింది. దానితరువాత ఇదే అత్యధిక వర్షపాతం. భారీ వర్షాలతో ఢిల్లీలో ఇప్పటికే లోతట్టు ప్రాంతాలతో పాటు, అండర్‌పాస్‌లు, పార్కులు, రోడ్లు పూర్తిగా జలమయ్యాయి. భారీ వర్షాలు కారణంగా ఢిల్లీలోని అన్ని పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించారు. హిమాచల్ ప్రదేశ్‌లో గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేనివర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా ఆదివారం నాటికి రాష్ట్రంలో తొమ్మిది మంది మరణించారు. ఇళ్లు కూలడం, కొండచరియలు విరిగిపడ్డం వంటి ప్రమాదాల్లో వీరు మృతి చెందారు. వర్షాలతో గంగానది ఉధృతంగా ప్రవహిస్తోంది. జాతీయ రహదారి 21ను అధికారులు మూసివేశారు. వరదల్లో పలు దుకాణాలు, కార్లు కొట్టుకునిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. ఏడు జిల్లాలకురెడ్ అలర్ట్, మూడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను వాతావరణ శాఖ ప్రకటించింది. ఆకస్మిక వరదలు, కొండ చరియలు విరిగి పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉత్తరాఖండ్‌లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో ఉధమ్ సింగ్‌లో ఒక ఇళ్లు కూలి ఇద్దరు మరణించారు. రాజస్థాన్‌లో ఆదివారం ఉదయానికి గత 24 గంటల్లో వర్షాల కారణంగా నలుగురు మృతి చెందారు. రాష్ట్రంలో తొమ్మిది జిల్లాల్లో 2,3 రోజుల వరకూ అతి భారీ వర్షాలు కురిసే అవకాశ ముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. జమ్ముకాశ్మీర్‌లో గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేనివర్షాలు కురుస్తునే ఉన్నాయి.



## రెండో విడత వారాహి యాత్ర..

హనుమాన్ జంక్షన్: రెండో విడత వారాహి యాత్రకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పయనమయ్యారు. యాత్రలో భాగంగా నిర్వహించనున్న బహిరంగ సభ కోసం పవన్.. ఏలూరుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై పవన్‌కు.. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. పార్టీ జిల్లా నాయకుడు చలమలచెట్టి రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు రోడ్డుకు ఇరువైపులా 3 కిలోమీటర్ల మేర వేచి ఉండి స్వాగతం పలికారు. కార్యకర్తలకు కారుపై నుంచి పవన్ అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఈ ర్యాలీలో జనసేన కార్యకర్తల బైక్‌ను కారు డీ కొనడంతో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి.

# ముదిరిన వివాదం..!

## గవర్నర్ చర్యలను నిరసిస్తూ రాష్ట్రపతికి తమిళనాడు సిఎం స్టాలిన్ లేఖ



చెన్నై : తమిళనాడు ప్రభుత్వం, గవరుర్ మధ్య వివాదం మరింత ముదిరింది. గవరుర్ చర్యలను నిరసిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకుమరో లేఖ రాశారు. గవరుర్‌ఆర్.ఎన్.రవి పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని, రాజ్యాంగ పదవిలో కొనసాగడానికి ఆయన ఎంత మాత్రమూ సరైన వ్యక్తి కాదని ఆయన చర్యలతో రుజువైందని ముఖ్యమంత్రి తన లేఖలో పేర్కొన్నారు. గవరుర్‌గా తన స్థాయికి తగనిరీతిలో ఆయన వ్యవహరించారంటూ నాలుగు ప్రధాన అంశాలను ముఖ్యమంత్రి తన లేఖలో వివరించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ఢిల్లీలో గవర్నర్ రవి సమావేశమైన సమయంలో శనివారం స్టాలిన్ ఈ లేఖ రాశారు.

గవర్నర్‌పై ముఖ్యమంత్రి ఆరోపణలు

రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకుఆమోద ముద్ర వేసేందుకు అనవసరమైన జాప్యం చేస్తున్నారు. నిందితులైన వ్యక్తులను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతి మంజూరు చేయడంలో ఆలస్యం చేస్తున్నారు. ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరులకు వ్యతిరేకంగా రాజకీయ, సైద్ధాంతిక వైఖరులు తీసుకుంటున్నారు. నిందితులకు మద్దతిస్తున్నారు. పోలీసు దర్యాప్తుల్లో జోక్యం చేసుకుంటున్నారంటూ స్టాలిన్ పలు ఆరోపణలు చేశారు. జనవరి 12న కూడా స్టాలిన్ ఇదే తరహాలో రాష్ట్రపతికి రాసిన లేఖను రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి అందచేశారు. మంత్రివర్గం నుండి సెంథిల్ బాలాజీని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన గవరుర్ తర్వాత తన ఆదేశాలను నిలుపు చేశారని కూడా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఇది రాజ్యాంగాన్ని తీవ్రంగా ఉల్లంఘించడమేనని విమర్శించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో, రాజ్యాంగ రూపకర్తల మనోభావాలను కాపాడేందుకుగానూ గవర్నర్‌ను రాజ్యాంగ పదవిలో కొనసాగించాలా లేదా అనే అంశాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకే వదిలివేస్తున్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# పడవలు బోల్తా - ఇద్దరు మత్స్యకారుల మృతి - ఒకరు గల్లంతు

సంతబమ్మాళి, కవిటి :వేర్వేరు చోట్ల పడవలు బోల్తా పడి ఇద్దరు మత్స్యకారులు మృతి చెందారు. ఒకరు గల్లంతయ్యారు. ఈ సంఘటనలు శ్రీకాకుళం జిల్లాలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గార మండలం బందరువానిపేటకు చెందిన పుక్కళ్ల లక్ష్మయ్య (53), సుకల సూర్యనారాయణ, గుంటు తలసయ్య, దుమ్ము కన్నయ్య, చోడిపిల్లి సూరిబాబు, గుంటు గణపతిరావు ఒకే బోటులో సముద్రంలో చేపల వేటకు బయలుదేరారు. అలల ఉధృతికి బోటు బోల్తా పడడంతో లక్ష్మయ్య మృతి చెందగా, గణపతిరావు గల్లంతయ్యారు. మత్స్యకారులు సూర్యనారాయణ, తులసయ్య, కన్నయ్య, సూరిబాబు ఈదుకుంటూ పోలాకి మండలం రాజారాంపురం వద్ద ఒడ్డుకు చేరుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.కవిటి మండలం కపాసుకుద్దికి చెందిన బడే ఢిల్లేశు(42), మైలపల్లి శ్యామ్ శేఖర్, మైలపల్లి శివ, బుడ్డ వీరయ్య, సూరాడ పేరయ్యతో కలిసి పడవలో చేపల వేటకు వెళ్లారు. సముద్రంలో కొంతదూరం వెళ్లేసరికి అలల ఉధృతికి పడవ బోల్తా పడింది. దీంతో, పడవలోని నలుగురు మత్స్యకారులు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. పడవ బోల్తా పడిన సమయంలో ఢిల్లేశుఅలలతో పోరాడి ఒడ్డుకు చేరాడు. అప్పటికే అతని కడుపులోకి పూర్తిగా ఉప్పునీరు చేరడం, శ్వాస అందకపోవడంతో కడలి ఒడిలో మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సోంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# బీసీ అంటే శ్రమ.. బీసీ అంటే పరిశ్రమ.. రాజ్యాధికారంలో భాగస్వాములు..







పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 9 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలో స్థానిక టౌన్ హాలులో పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం వారి ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య , శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి , ఎమ్మెల్సీ సునీత , ఎమ్మెల్సీ యేసు రత్నం , దేవెల్ల రేవతి , నాగార్జున యాదవ్ , కృష్ణ బలిజ చైర్మన్ భవాని , పురుషోత్తం , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు గూడూరు నాని వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, మరియు బీ.సీ సంఘాల, జిల్లా బీ.సీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సభకు హాజరైన బీసీ సోదరులందరికీ, బీసీ అక్కచెల్లెమ్మ లందరికీ నిండుమనసుతో, రెండు చేతులు జోడించి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రసంగం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నుకున్న బీసీ ప్రజాప్రతినిధులు సహా అన్ని పదవుల్లో ఉన్న బీసీ కుటుంబం ఈ రోజు జనసముద్రంలా తన ముందు ఉందని అన్నారు. బీసీ అంటే శ్రమ, బీసీ అంటే పరిశ్రమ అని అన్నారు. మన ఇంటి గడప, ఇంటి ఇటుకలు, ఇంటి పునాది నుంచి పై కప్పు వరకు ప్రతీ అనువు బీసీ అని, వ్యవసాయానికి ఉపయోగించే ప్రతీ పనిముటు తయారీ బీసీ అని, మన హరిదాసులు, బుర్ర కథ, గంగిరెద్దుల ఆట మొదలు అన్ని రకాల సంస్కృతిక కళారూపాలన్నీ బీసీ అని డా. గోపిరెడ్డి పేర్కొన్నారు. బీసీల గురించి ఒక్క మాటలో చెప్పాలంటే ఈ దేశ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికతకు ఎంత చరిత్ర ఉందో, వాటిని వేల సంవత్సరాలుగా వారి భుజస్కంధాల మీద మోస్తున్న ఘనమైన చరిత్ర బీసీలది అని గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా 139 కులాల పేర్లతో 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశానని సగర్వంగా తెలియజేస్తున్నానని అన్నారు. శాశ్వత బీసీ కమిషన్‌ను దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలోనే నియమించాం. నామినేటెడ్ పదవుల్లో 50 శాతం బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు, మైనార్టీలకు రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పాం. ఆ మాటను తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టం చేశాం. నామినేషన్ పనుల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు హామీ ఇచ్చామని, దీన్ని కూడా తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టం చేసి మరీ అమలు చేస్తున్నాన్నారు. బీసీల కోసం జగనన్న చేదోడు, జగనన్న తోడు పథకాలు తీసుకొచ్చామన్నారు. 45 సంవత్సరాలు నిండిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అక్కచెల్లెమ్మల కోసం చేయూత పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.చంద్రబాబు ఒక్క బీసీని రాజ్యసభకు పంపించలేదు. కానీ, మన ప్రభుత్వం ప్రతీ అడుగులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించాం. ఈ మూడున్నరేళ్లలో ఎనిమిది రాజ్యసభ స్థానాలు దక్కితే..సగం బీసీలకే ఇచ్చాం. రాష్ట్రం విషయానికొస్తే.. ఐదుగురు డిప్యూటీ సీఎంలలో నలుగురు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే. 32 మంది ఎమ్మెల్సీలలో 18 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైన్టార్టీలే. శాసన సభ స్పీకర్‌గా బీసీ నేత తమ్మినేని సీతారాం, మండలి చైర్మన్‌గా ఎస్సీ నేత మోషేన్‌రాజును నియమించాం.శాసన మండలిలో వైఎస్ఆర్‌సీపీ 32 మంది సభ్యుల్లో బీసీలే అత్యధికం. మండల పరిషత్ పదవుల్లో 67 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే. రెండో విడత కేబినెట్‌లో 70 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే. కేబినెట్‌లో పదకొండు మంది బీసీ మంత్రులు ఉన్నారు. కేబినెట్‌లో 56 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు స్థానం కల్పించాం. రాష్ట్రంలోని 117 మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌లలో 84లో 44 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే ఉన్నారు. 137 కార్పొరేషన్ చైర్‌పర్సన్‌లలో 79 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే ఉన్నారు. 196 వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పదవుల్లో 76 బీసీలకే..ప్రభుత్వ కార్పొరేషన్‌లలో 137 చైర్మన్ పదవుల్లో 58 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారు. 86 శాతం మేయర్ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే ఉన్నారు. 484 డైరెక్టర్ పదవుల్లో 58 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారు. గ్రామ సచివాలయాల్లో లక్షా 30 వేల ఉద్యోగుల్లో..84 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే ఉన్నారు. 30 లక్షల ఇళ్ల పట్టాలలో 84 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే ఇచ్చాం. మొత్తంగా రాజకీయ, సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చాం అని డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బీసీలకు బడ్జెట్‌లో కాదు, గుండెల్లో స్థానమిచ్చాం. డీబీటీ, నాన్ డీబీటీ కింద మూడున్నరేళ్ల పాలనలో ఏకంగా రూ.1.63 లక్షల కోట్లు ఖర్చు చేశాం. కేవలం డీబీటీ ద్వారా అక్షరాల రూ.86 వేల కోట్ల సాయం అందించాం. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, నిరుపేద వర్గాలవారే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనక ఉన్న ఆ నలుగురు కూడా మీరే అని సగర్వంగా తెలియజేస్తున్నాను అని గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్లు, ఎంపీపీ , మండలం లోని వివిధ గ్రామాల బీ.సీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, బీ.సీ వార్డు మెంబర్లు, వార్డ్ ఇన్చార్జిలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం బీ.సీ నాయకులు, కార్యకర్తలు, మహిళ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## దత్త క్షేత్ర తూర్పు భాగ ప్రహరీ నిర్మాణానికై భూమి పూజ



వేటపాలెం, జూలై 09, ప్రజాపాలన : వేటపాలెం మండల పరిధిలోని, కొత్తపాలెం రోడ్లో గల దత్తక్షేత్రం నందు, క్షేత్ర ప్రహరీ నిర్మాణంలో భాగంగా, ఆషాఢ బహుళ సప్తమి సందర్భంగా, తూర్పు భాగంలో నిర్మాణ పనులు ప్రారంభిస్తూ, అత్యంత భక్తి శ్రద్ధలతో భూమిపూజ చేశారు. శ్రీ దత్తక్షేత్రం దక్షిణ, పశ్చిమ దిక్కులలో ప్రహరీ నిర్మాణం పూర్తి చేసుకొని, తూర్పు భాగం ప్రహరీ నిర్మాణానికై భూమిపూజ చేశామన్నారు.ఈ సందర్భంగా ఆలయ కన్వీనర్ కె.ప్రమీలాదేవి, అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు లు మాట్లాడుతూ, దాతల సహకారం కోరటం, స్వామి ఆశీస్సులతో దక్షిణ, పశ్చిమదిశలలో ప్రహరీ నిర్మాణం సంపూర్ణంగా ఏర్పాటు చేయడం జరిగిందని, కానీ తూర్పుదిశలో ప్రహరీ నిర్మాణానికై, దాతల సహకారం కోరుతున్నామన్నారు.చదరపు అడుగుకు రు.150/-ల చొప్పున కూడా భక్తులు సహకారం అందించి, స్వామి వారి కృపా కటాక్షములు పొందాలని కోరారు.కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి నున్నా శివప్రసాదరావు, సహాయ కార్యదర్శి కె.మురళీ కృష్ణ, పాలెపు వెంక టేశ్వరరావు, దత్త మహిళా సభ్యులు పూటుకూరి రమాదేవి, శిరం కుమారి, చంద్రపాటి విజయలక్ష్మి, పెనుగొండ రాజేశ్వరి, కొత్తపేట లక్ష్మి, ఆలయ అర్చకులు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం



వేటపాలెం, జూలై 09, ప్రజాపాలన : రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, ఆ పార్టీ నాయకులు అన్నా రు. తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోని, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం. కొండయ్య ఆదేశానుసారం, వేటపాలెం మండలం, చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని, కొణిజేటి పురి కాలనీ నందు, ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగు దేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే పథకాలు ఆడబిడ్డనిధి, తల్లికి వందనం, దీపం పథకం, మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం, 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, అన్నదాతకు ఆర్థిక సహాయం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి కుళాయి సౌకర్యం, పేదలను సంప న్నులను చేయు పథకాలను వివరించారు. కార్యక్రమంలో బొగ్గుల పార్థసారథి, నాసిక వీరభద్రయ్య, షేక్ సుభాని, కీర్తి వెంకటేశ్వర్లు, చింతా రామకృష్ణారావు(రాము), తేలప్రోలు నాగేశ్వరావు, షేక్ లాల్ అహ్మద్, షేక్ యూసుఫ్, గుత్తి ప్రసాద్, బట్టు వీరాంజనేయులు, మచ్చా శేఖర్, ఒలుకుల అయ్యప్ప, వెంగళ భరత్, గట్టు శ్రీను, బండారు మల్లికార్జున, కౌతవర పు జనార్ధనరావు, బుద్ది దుర్గా మల్లేశ్వరి, దేవన విజయలక్ష్మి, బండారు శివప్రసాద్ పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థలలో సేవలు అందించడం ఆనందంగా ఉంది



బాపట్ల ప్రజాపాలన జులై 9: పలు స్వచ్ఛంద సంస్థలలో ప్రజలకు సేవలు అందించడం ఆనందంగా ఉందని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల జరిగిన రోటరీ క్లబ్ నూతన కమిటీలో ట్రెజరర్ గా ఆయన నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఎన్జీవోహంలో ఆయనకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ తరఫున సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ వృత్తిరీత్యా జర్నలిస్టుగా పనిచేస్తున్న పలు స్వచ్ఛంద సంస్థలలో సేవలందించడానికి తనకు సభ్యులు సహకారం అందిస్తున్నారని వారి సహకారంతో రానున్న రోజుల్లో మరింత ముందుకు సాగుతానని తెలిపారు.

**ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆత్మీయ సమావేశం**

ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసుకొని సంవత్సరం కాలం గడిచిన సందర్భంగా ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించినట్లు గౌరవాధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్గనైజేషన్ కు సంబంధించి పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆర్గనైజేషన్ తరపున తమ సంస్థ సభ్యుల సహకారంతో నిరంతరం ఆపదలో ఉన్న వారికి సేవలు కొనసాగిస్తామని తెలిపారు. పేదలకు సహకారం అందించడంలో అండగా నిలుస్తున్న తమ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడానికి తహసిల్దార్ సుగుణతో ఎంపిపి సుంకర పరిశీలన



గోకవరం జులై 9 ప్రజాపాలన: గోకవరం ఇందిరా మోడ్రన్ కాలనీ వాసులు సమస్యలు పరిష్కరించాలని ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబుకు వినతిపత్రాన్ని అందించడంతో వారి సమస్యలు పరిష్కరిస్తామని ఎంపిపి హామీ ఇవ్వడం తెలిసిన విషయమే.దానికి అనుగుణంగా తొలి అడుగులు వేసి కాలనీ వాసులు సమస్యలు పరిష్కరించడానికి ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు తహశీల్దార్ సుగుణ తో కలిసి ఇందిరా మోడ్రన్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిశీలించారు.ఎంపిపి శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ కాలనీ వాసులకు కేటాయించిన రోడ్డు కాలవగా మారడంతో రోడ్డు లేక. నివసి ఉంటున్న వరు బయటకి రావడానికి దారి లేకుండా పోయిందని, రోడ్డు లేక కొంత మంది ఇళ్ళు నిర్మించుకోలేదని గత పాలకులకు ఎన్ని సార్లు మోర పెట్టుకున్న ఫలితం లేదని కాలనీ వాసులు నాకు వివరించి సమస్యలు పరిష్కరించాలని కోరారని,వారి సమస్యలను పరిష్కరించాడానికి తహశీల్దార్ సుగుణకు సమస్య వివరించిన వెంటనే స్పందించి ఈరోజు నాతో కలిసి కాలనీని పరిశీలించి వీలైనంత త్వరగా రోడ్డును ఏర్పాటు చేసి ఇందిరా మోడ్రన్ కాలనీ వాసులు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు.కాలనీ వాసులు మాట్లాడుతూ ఎన్నో సార్లు అధికారులు చుట్టూ,నాయకులు చుట్టూ తిరిగి మా సమస్యలు పరిష్కరించాలని కోరిన గత పాలకులు పట్టించు కోలేదని ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు కు సమస్యలు వివరించిన వెంటనే అధికారులతో కలిసి ఎదుర్కొంటున్నా సమస్యలు పరిశీలించి వీలైనంత త్వరగా రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఎంపిపి కి,తహసీల్దార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ తోలేటి రమ్యశ్రీ రాంప్రసాద్, సచివాలయం కన్వీనర్ వెంకటేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై గోకవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



గోకవరం జులై 9 ప్రజా పాలన: జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు వారి కుటుంబ సభ్యులపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గోకవరం మండలం జనసేన పార్టీ వీర మహిళలు జనసైనికులు ఆధ్వర్యంలో గోకవరం పోలీస్ స్టేషన్ లో గోకవరం మండల జనసైనికులు సబ్ ఇన్స్పెక్టర్ శివ నాగబాబు గారికి ఫిర్యాదు చేశారు. జనసేన పార్టీ పై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా ప్రతి మండలంలో ఉన్న పోలీస్ స్టేషన్లో జనసైనికులు అందరూ ఫిర్యాదు చేయాలని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం లీగల్ సెల్ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలకు అనుగుణంగా శనివారం పవన్ కళ్యాణ్ గారి కుటుంబంలోని స్త్రీలపై అసభ్య పదజాలంతో మాట్లాడిన వర్ర రవీందర్ రెడ్డి అనే వ్యక్తి సోషల్ మీడియా వేదికగా అసభ్యంగా మాట్లాడడంతో ఆ వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు..

## పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ప్రారంభించిన మంత్రి అంబటి



సత్తెనపల్లి ప్రజాపాలన : పట్టణంలో 13వ వార్డులో ఉన్న పశు వైద్యశాల ఆవరణములో నూతనంగా నిర్మించిన పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ ,అనుబంధ రంగమైన పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. రైతాంగానికి ,పశుపోషకులకు ఉపయోగపడేలా సంచార పశు వైద్య సేవ వాహనాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. పాడి పరిశ్రమ రైతాంగానికి ఆర్థిక చేతులు ఇచ్చే విధంగా ఉంటుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఇక్కడ ఏర్పాటుచేసిన రోగా నిర్ధారణ ప్రయోగశాల వ్యాధి బారిన పడిన పశువులకు తక్షణం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్ ,మల్లికార్జున్ రెడ్డి, మండల నాయకులు ఈసా, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కే కాంతారావు, సత్తెనపల్లి ,రాజుపాలెం, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, వీరయ్య, నాలుగు మండలాల వైద్యాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఓటు అనే ఆయుధంతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించండి

**అచ్చుతాపురం గ్రామంలో ఇంటింటికి భవిష్యత్ కు గ్యారంటీ కరపత్రాలను పంపిణీ చేసిన టిడిపి నాయకులు**

గోకవరం జులై 9 ప్రజా పాలన:5 కోట్ల ఆంధ్రులకు “భవిష్యత్తుకు గ్యారంటీ” ఇస్తూ మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో



కరపత్రాలను అచ్యుతాపురం గ్రామంలో 26 బూత్ లో బూత్ ఇంచార్జ పిట్టా అరుణ్,గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కోలా ఏసుబాబు,తెలుగు దేశం పార్టీ నాయకులు కొత్త పల్లి సత్యన్నారాయణ,ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సంపద సృష్టించడం ఆ సంపద ద్వారానే సంక్షేమ పథకాలు అమలు చేయడం ఒక్క చంద్రబాబు నాయుడు కే సాధ్యమని,సంక్షేమ పథకాల పేరుతో వైసిపి ప్రభుత్వం పేదలకు 10 రూపాయలు ఇచ్చి 90 రూపాయలు కొట్టేస్తున్నారని నిత్యవసర వస్తువులన్నీ రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి జ్యోతుల నెహ్రూ కి మన గ్రామం నుండి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని అభ్యర్థించారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం దొంగ ఓట్లతో గెలవాలని చూస్తుందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి వైసిపి ప్రభుత్వాన్ని ఓటు అనే ఆయుధంతో గద్దె దించాలని కోరారు.ఈకార్యక్రమంలో జుత్తుకనాగేశ్వరరావు,యువ్వకులసత్యనారాయణ,పెనుముచ్చ అచ్చయ్య,తాళాబత్తుల దానియేలు,దువ్వాన సురేష్ కుమార్,గుర్రాల సత్యానందం,మద్దానరసింహం,తాళాబత్తుల వాడపల్లి,దడాల వీర్రాజు, గోక రమేష్,అరుగుల పండు,పిట్టా నాగేంద్రుడు, తెలుగు రాంబాబు,గోరింకల అప్పారావు,బత్తుల జయన్న, మిట్టపల్లి యోహాను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునిసిపాలిటీ అధికారులు మొద్దునిద్ర వీడాలి

## 24వ వార్డులో సమస్యలపై నిలదీసిన నల్లపాటి

## " మార్నింగ్ టీ విత్ నల్లపాటి" కార్యక్రమం విజయవంతం






పల్నాడు జిల్లా .నరసరావుపేట .జూలై 9 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలోని మునిసిపల్ అధికారులు మొద్దునిద్ర వీడాలని, ప్రజల ఇబ్బందులు పరిష్కరించడంపై దృష్టి సారించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) అన్నారు. "మార్నింగ్ టీ విత్ నల్లపాటి" కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం పట్టణంలోని 23,24 వార్డుల్లో ఆయన పర్యటించి ప్రజాసమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 24వ వార్డులో పైప్ లైన్ కోసం మునిసిపల్ సిబ్బంది చాలా రోజుల క్రితం రోడ్డు తవ్వేసి మూయకుండా వదిలేసారని స్థానిక ప్రజలు నల్లపాటి రాము దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యపై నల్లపాటి రాము స్పందిస్తూ.. ఇది మునిసిపల్ అధికారుల అలసత్వానికి అద్దం పడుతుందన్నారు. రోడ్లు తవ్వేసి మూయకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అక్కడ నీరు నిలిచిపోవడంతో దోమల వ్యాప్తితో పాటు ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు. ఈ సమస్యపై అధికారులకు స్పందన ద్వారా తెలియజేస్తామని, వారం రోజుల్లోగా పరిష్కారం చూపని యెడల కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగుతామని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక ప్రజలకు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంచి అవగాహన పెంచారు. అక్కడి నుండి నరసరావుపేట మండలం కేసానుపల్లిలో అసంపూర్తిగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనారిటీ గురుకుల పాఠశాలను నల్లపాటి రాము సందర్శించారు. తెలుగుదేశం హయాంలో ఈ గురుకుల పాఠశాలకు 12 ఎకరాల స్థలం మంజూరు చేసి నిర్మాణానికి అవసరమైన నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. కానీ గత నాలుగేళ్లుగా వైసీపీ ప్రభుత్వ పాలనలో ఈ పాఠశాల నిర్మాణం నిర్లక్ష్యానికి గురైందని ఎద్దేవా చేసారు. విద్యారంగానికి పెద్ద పీట వేయడం అంటే ఇదేనా అంటూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ పై, స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డిపై నిప్పులు చెరిగారు. తక్షణమే ఈ గురుకుల పాఠశాల నిర్మాణంపై దృష్టి సారించకుంటే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు పోనుగంటి శ్రీనివాసరావు, చెన్నారావు, మాబు, వెంకటరావు, ఇండమూరి శ్రీనివాసరావు, జానీ, సుబానీ, శంషద్ తదితరులు పాల్గొన్నారు.

# కొహాన్స్ కెమికల్ కంపెనీ ఇంక్రిమెంట్లలో జాప్యం

### తమ సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత లోకల్ వారికి మొండి చేయి చూపిస్తున్న వైనం







జగ్గయ్యపేటజూలై 9 ప్రజాపాలన ప్రతినిధి: మండలపరిధిలో ముత్యాల గ్రామ పరిధిలో గల కోహాన్స్ లైఫ్ సైన్సెస్ కెమికల్ కంపెనీలో కంపెనీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, హెచ్ ఆర్ మేనేజర్లు తమ సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత నిస్తూ లోకల్ వారిపై మానసిక ఒత్తిడి పనిభారాన్ని మోపుతూ అనేక రకాలుగా చిత్రహింసలు చేస్తూరని తమరికి రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు. అంతేకాక ప్రతి సంవత్సరంఇంక్రిమెంట్ల( జీతాలు పెంచే విషయంలో) విషయంలో విభేదాలు చూపిస్తూ తమ సొంత సామాజిక వర్గానికి మరియు నాన్ లోకల్ వారికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ ప్రాంతానికి చెందిన కార్మికుల పట్ల వివక్షత చూపుతున్నారని వారు తెలిపారు. తమ సామాజిక వర్గంలో పదవ తరగతి కూడా పాసు గాని వారికి ప్రమోషన్లుఇంక్రిమెంట్లు, మిగతా వారు గ్రాడ్యుయేషన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసినప్పటికీ కనీస ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వని పరిస్థితి ఈ కంపెనీలో జరిగింది. ఈ విధంగా అర్హత లేని వారికి అధిక ప్రాధాన్యతరిస్తూ అర్హత ఉన్న వారిని అణిచివేయండి చేస్తున్నారని కార్మికులు తెలిపారు. అన్యాయాన్ని ప్రశ్నించిన వారి పట్ల బెదిరింపులు, మానసిక ఒత్తిడిలకు పాల్పడుతున్నారని శ్రామికులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. మా కష్టానికి సరిపడా ప్రతిఫలం ఇవ్వకుండా ఈ ప్రాంతానికి కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులు కేటాయించి వారు చేసే అన్యాయాలను కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో పనిచేసిన యాజమాన్యాలు ఈ ప్రాంత కార్మికులకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి ఎంతో గౌరవించే వాళ్ళని తెలిపారు. గత రెండు సంవత్సరాల క్రితం కొత్త యాజమాన్యం వారు ఈ కంపెనీని కొనుగోలు చేసిన ఈ ప్రాంత కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా తమ ధోరణి మార్చుకోకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు బాధ్యులవుతారని వారు హెచ్చరించారు. అలాగే ఈ కంపెనీలో పనిచేస్తున్న ఈ ప్రాంత కార్మికులపై జరుగుతున్న వివక్షత, అన్యాయం, తదితర అంశాలపై స్థానిక రాజకీయ నాయకులు అధికారులు విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఈ ప్రాంత కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# దోమలు బాబోయ్... దోమలు

## విష జ్వరాలతో ప్రజలు భయాందోళనలు...




పత్తికొండ ప్రజాపాలన ప్రతినిధి : పత్తికొండ మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారినాయి. డ్రైనేజ్ కాలవలలో మురికి నీరు నిలవడం వల్ల దుర్వాసన వెదజల్లడంతో, దోమలు ఇళ్లల్లో కోస్తున్నాయనీ, ప్రజలు దోమలు బాబోయ్ దోమలు భయభ్రాంతులకు గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు డ్రైనేజ్ కాలువ లేక ఇంటిముందే మురికి నీరు పారుతున్నాయని కాలనీవాసులు అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు కాలినడకన వెళ్లేవారు ఇబ్బందులు తప్పడం లేదు. మురికి నీరు నిల్వ చేయడం వల్ల దోమలు పుట్టి ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయనీ, అనారోగ్యాలకు గురవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు కుట్టడం వల్ల మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ విష జ్వరాలు వస్తాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మండల గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారి స్పందించి దోమల మందు స్ప్రే చేయించాలని పట్టణ గ్రామీణ ప్రజలు కోరుతున్నారు. దోమల మందు స్ప్రే చేయిస్తాం.. : ఎంపీడీవో కవిత పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో దోమలు ఎక్కువగా ఉన్నాయి.పంచాయతీ కార్యదర్శులకు చెప్పి దోమల మందు స్ప్రే చేస్తా ప్రజల ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టి ఉంచుతామని తెలిపారు. విష జ్వరాలు వస్తాయని భయాందోళన : ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి తాజ్ మహమ్మద్ పట్టణ గ్రామీణ ప్రాంతాలలో దోమల బెడద ఎక్కువగా ఉందని దోమల ద్వారా విష జ్వరాలు ప్రబలించే అవకాశం ఉందని ప్రజల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాలపై పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ.కృష్ణయ్య



బాపట్ల ప్రజాపాలన జులై 9: రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని కొనసాగిస్తూ అల్లర్లకు పాల్పడితే జిల్లా బహిష్కరణ తప్పదని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. ఆదివారం బాపట్ల జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ నందు పట్టణ సీఐ కృష్ణయ్య పట్టణంలోని రౌడీషీటర్లకు ఎస్పీ ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ నిర్వహించి ప్రశాంత వాతావరణంలో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్ల పై ఎల్లప్పుడూ నిఘా ఉంటుందన్నారు. వారు కలుస్తున్న వ్యక్తులు చేస్తున్న పనులపై ఆరా తీస్తూ ప్రజాశాంతికి బంధం కలిగించేలా ప్రవర్తిస్తే పీడీ యాక్ట్ అమలు చేసి జిల్లా బహిష్కరణ లేదా జైలుకు పంపడం జరుగుతుందన్నారు. ఎక్కడ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు తెలిసిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా నేరాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రఫీ పాల్గొన్నారు.

# ముండ్లపూడిలో ఘనంగా మహాభారత ఉత్సవాలు, పట్టువస్త్రాలు అందజేసిన పులివర్తి సుధారెడ్డి



తిరుపతి జిల్లా, ప్రజాపాలన న్యూస్: తిరుపతి రూరల్ మండలం, ముండ్లపూడి గ్రామంలో మహాభారతం ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గారి సతీమణి పులివర్తి సుధారెడ్డి గారు ద్రౌపది సమేత ధర్మరాజు స్వామి వారికి రూ 1,01,116/- విరాళంతో పాటు పట్టువస్త్రాలు సమర్పించారు. అంతే కాకుండా కార్యకర్తలు ఎవరికి వారు స్వచ్ఛందంగా విరాళాలు అందజేశారు. గ్రామ పెద్దలు, ఆలయ అధికారులు, స్థానిక నేతలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఉత్సవాలలో భాగంగా దుర్యోధన వధ ఘట్టాన్ని ఆమె తిలకించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కళ్లకు కట్టినట్లు రక్తికట్టిస్తున్న కళాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మహాయజ్ఞం ధ్వజారోహణతో మొదలై దుర్యోధన వధతో ముగుస్తుందన్నారు. దీనిలో శ్రీకృష్ణలీలలు, పాండవ జననం, బకాసురవధ, ద్రౌపది స్వయంవరం, సుభద్రా



కళ్యాణం, రాజసూయయాగం, విరాటపర్వం, ఉత్తర గోగ్రహణం, గయోపాఖ్యానం, శ్రీకృష్ణరాయబారం, కర్ణమోక్షం, దుర్యోధనవధ, ధర్మరాజు పట్టాభిషేకం వంటి ఘట్టాలు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. ప్రతి ఘట్టం ఒక మహోత్సవమేనని అభివర్ణించారు. ద్రౌపదితో పాటు పాండవుల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణోత్సవాన్ని ఘనంగా జరుపుతారని తెలిపారు. బండికుంభం ఘట్టంలో భీమసేన పాత్రధారిని ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండిపై ఊరేగించి బూరి నైవేద్యాలు సమర్పిస్తారని చెప్పారు. చివరిగా ఆలయం వద్ద భీమసేన, బకాసురుని యుద్ధ దృశ్యాలు ప్రదర్శిన ఆకట్టుకుంటాయని తెలిపారు. ఈ పండుగలో అర్జునుడి తపస్సుకు ఒక ప్రత్యేకత ఉందని వివరించారు. ఒక తాడి చెట్టుని ప్రతిష్ఠించి, అర్జునుడు ఆ చెట్టు ఎక్కేందుకు వీలుగా కొయ్య మెట్లు అమర్చి చెట్టును అందంగా అలంకరిస్తారని, అర్జునుడు పాత్రదారి పద్యాలు పాడుతూ చెట్టు ఎక్కి పూలు, నిమ్మకాయలు విసురుతారన్నారు. ఆ నిమ్మకాయలు తింటే సంతానం కలుగుతుందని, విసిరిన పువ్వులు సౌభాగ్యాన్నిస్తాయనీ భక్తులు విశ్వసిస్తారని వెల్లడించారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

**సోమవారం 10, జులై 2023**

## సరిహద్దులు దాటిన 'సంఘీభావం'

భావసారూప్యత సరిహద్దులు దాటుతోంది. భావజాల సంఘీంభావం పొంగిపొర్లుతోంది. ఫ్రాన్స్‌లో చెలరేగుతున్న హింసను ఉక్కుపాదంతో తొక్కిపారేయాలన్న ఫ్రెంచ్ మితవాదుల వాదనలను మన దేశంలోని హిందూత్వ వాదులు ఎటువంటి మినహాయింపులు లేకుండా సమర్థిస్తున్నారు. ఇందుకు కారణమేమిటో తరచి చూసేముందు ఫ్రెంచ్ అల్లర్ల వెనుక కథ క్లుప్తంగా చూద్దాం.పారిస్ తదితర ఫ్రెంచ్ నగరాల శివారు ప్రాంతాలను 'బాన్లీయూస్' అని పిలవడం పరిపాటి. వీటిలో నివాసముండే వారిలో అత్యధికులు వలసదారులే. ఒకనాటి ఫ్రాన్స్ వలస రాజ్యాల నుంచి వచ్చిన పేద ప్రజలే బాన్లీయూస్‌లో ఎక్కువగా కనిపిస్తారు. మతం, జాతి పరంగా కూడా పూర్తిగా భిన్నమైనవారు కావడంతో ఈ వలసదారులు వివక్షకు గురవుతున్నారు. ఫలితంగా తరచు అల్లర్లు జరుగుతున్నాయి. పారిస్ శివారు ప్రాంతమైన నాంటెర్రె నివాసి అయిన 17 ఏళ్ల ముస్లిం యువకుడు నహెల్ మెర్జౌక్‌ని పోలీసులు కాల్చిచంపడంతో ప్రస్తుత విధ్వంసకాండ ప్రారంభమయింది. ఆఫ్రికా దేశమైన అల్జీరియా మూలాలున్న ఈ యువకుడిని, తాము ఆదేశించినా కారు ఆపలేదన్న కారణంగా ఓ శ్వేతజాతి పోలీసు కాల్చివేశాడు. ఆ ఘటన వీడియో వైరల్ కావడంతో శివారు ప్రాంతాల వలసదారులు హింసాకాండకు పాల్పడుతున్నారు. తమ పట్ల సకల వివక్షలు అంతరించాలని నినదిస్తున్నారు. ఆందోళనలలో పాల్గొంటున్న చాలామంది నహెల్ వయసు వారే. 'శివారు ప్రాంతాలలోని ప్రజలపట్ల పోలీసులు క్రూరంగా ప్రవర్తించడం పచ్చి నిజం. దీనికితోడు పేదరికం, అభద్రత ఆ బాధితులను వ్యవస్థపై తిరుగుబాటుకు పురిగొల్పాయి' అంటారు ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త ఫాబియన్ ట్రూంగ్. నహెల్ దురంతంతో ఫ్రెంచ్ సమాజంలోని జాత్యహంకార ధోరణులు మళ్లీ చర్చనీయాంశమయ్యాయి. ఫ్రెంచ్ వలస రాజ్యాల నుంచి వచ్చినవారే కాకుండా పశ్చిమాసియా దేశాల అల్లకల్లోల పరిస్థితుల నుంచి బయటపడేందుకు ఫ్రాన్స్‌కు తరలి వచ్చిన శరణార్థులతో ఫ్రెంచ్ సమాజంలో ముస్లింల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రస్తుత హింసాకాండకే కాకుండా ఫ్రాన్స్ శ్వేతజాతీయులు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు ఈ ముస్లిం వలసదారులే కారకులని మితవాద రాజకీయ పక్షాలు ఆరోపిస్తున్నాయి. లీ పెన్, ఎరిక్ జెమ్మోర్ మొదలైన మితవాద నాయకులు ఎన్నికలలో కూడా చెప్పుకోదగిన విజయాలు సాధిస్తున్నారు. క్రైస్తవ మత విలువలు అంతరించిపోతున్నాయని, శ్వేతజాతీయుల కంటే ఆఫ్రికన్లు, అరబ్బుల సంఖ్య పెరిగిపోతున్నదని అంటూ వీరు భావోద్వేగాలు రెచ్చగొడుతున్నారు. ఇది ఫ్రెంచ్ ప్రజలను బాగా ప్రభావితం చేస్తోంది. కనుకనే నహేల్ కుటుంబాన్ని ఆదుకోవడానికి ఉద్దేశించిన సహాయనిధి కంటే, ఆ ముస్లిం యువకుడిని కాల్చి చంపిన పోలీస్ అధికారి కుటుంబాన్ని ఆదుకోవడంకోసం ఏర్పాటు చేసిన నిధికే ఎక్కువ విరాళాలు అందాయి. ఈ ముస్లిం అంశమే ఫ్రెంచ్ జాత్యహంకారవాదులకు మద్దతునిచ్చేందుకు మన దేశంలోని హిందూత్వ మద్దతుదారులను పురిగొల్పుతోంది. ఫ్రెంచ్ నగరాలలో రేగుతున్న అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని హిందుత్వ వాదుల సామాజిక మాధ్యమాల వేదికలు గట్టిగా కోరుతున్నాయి. అల్లర్లను అదుపు చేసేందుకు ఫ్రాన్స్‌కు సహాయపడాలని ఇటీవల ట్విటర్‌లో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు బ్రిటన్ నుంచి అందిన (?) ఒక విజ్ఞప్తిని ఆ మరుసటి రోజు యూపీ ముఖ్యమంత్రి కార్యాలయం ట్యాగ్ చేస్తూ చేస్తూ శాంతిభద్రతల నిర్వహణలో యోగి నమూనాను ఘనంగా కొనియాడుతూ రీట్వీట్ చేసింది. జర్మనీ ప్రొఫెసర్, సుప్రసిద్ధ హృద్రోగ నిపుణుడు ఎన్. జాన్ కామ్ పేరిట ఉన్న ఆ ట్వీట్ 'ఫ్రాన్స్‌లో అల్లర్లను నియంత్రించేందుకు భారత్ తక్షణమే యోగి ఆదిత్యనాథ్‌ను ఆ దేశానికి పంపించాలి. ఆయన 24 గంటల్లో ఆ ఆందోళనలను అణచివేస్తాడు' అని వ్యాఖ్యానించింది. దీనికి ప్రతిగా ఆదిత్యనాథ్ కార్యాలయం 'ఏ దేశంలోనైనా తీవ్రవాదం పురిగొల్పిన అల్లర్లతో శాంతిభద్రతలకు అపాయం వాటిల్లినప్పుడు, మహరాజ్ సువ్యవస్థితం చేసిన 'యోగి నమూనా'ను అనుసరించి, ఉపశమనం పొందేందుకు ప్రపంచం ఆరాటపడుతోంది' అని వ్యాఖ్యానించింది. జాన్‌కామ్ పేరిట వెలువడిన ఆ ట్వీట్ నకిలీదని, చీటింగ్ కేసులో అరెస్టయిన నరేంద్ర విక్రమాదిత్య యాదవ్ ఆ జర్మన్ వైద్యుడి పేరిట ఈ పనిచేశారని తరువాత బయటపడింది. ఏమైనా ఆ ట్వీట్ మనదేశంలోని హిందూత్వమద్దతుదారులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. బీజేపీ నాయకులు దానిని ప్రచారంలో పెడుతూ ఆదిత్యనాథ్‌ను ఆకాశానికి ఎత్తేశారు. కొన్ని హిందీ చానెళ్ళు ఆ ట్వీట్‌ను ఉటంకిస్తూ ఫ్రాన్స్ నేతలు ఆదిత్యనాథ్ సహాయాన్ని అర్థించారని వ్యాఖ్యానించాయి. కొన్ని చానెళ్ళు శాంతి భద్రతల పరిరక్షణలో యోగి నమూనాకు అంతర్జాతీయ ఖ్యాతి పెరుగుతున్నదంటూ పలు ప్రోగ్రామ్‌లు నిర్వహించాయి.యూపీలో 2017లో ఆదిత్యనాథ్ అధికారానికి వచ్చింది మొదలు, నేరస్థులకు చట్టవిరుద్ధంగా మరణశిక్షలు అమలుపరచడం జరుగుతోంది. ఆ రాష్ట్ర జనాభాలో ముస్లింలు 20 శాతం మేరకు ఉండగా, ఆదిత్యనాథ్ సర్కార్ ఆధ్వర్యంలో జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లలో చనిపోతున్నవారిలో 37 శాతంమంది ముస్లింలేనని అధికారికగణాంకాలే వెల్లడించాయి. శాంతి భద్రతల నిర్వహణలో 'యోగి ఆదిత్యనాథ్ నమూనా' అంటే ఇదే. హిందుత్వ భావజాలాన్ని సమర్థించే సామాజిక మాధ్యమ ఖాతాలు ఫ్రాన్స్ అల్లర్లకు ముస్లింలనే బాధ్యులుగా పరిగణిస్తున్నాయి. పాశ్చాత్య జాత్యహంకార సోషల్ మీడియా అకౌంట్లను ఉటంకిస్తూ మన దేశంలోని కొన్ని న్యూస్ ఛానెల్స్ సైతం ఫ్రాన్స్‌లో కొనసాగుతున్న అల్లర్లు, లూటీలకు ముస్లిం వలస దారులే కారణమని వివరిస్తున్నాయి. ఫ్రాన్స్‌ను కుదిపివేస్తున్న సంఘటనలలో 'ఇస్లామిస్ట్'ల పాత్ర ఉందని ఆరెస్సెస్ అధికార పత్రిక 'ఆర్గనైజర్' వ్యాఖ్యానించింది. నిరసనకారులను అణచివేసేందుకు హింసాత్మక పద్ధతులను ఉపయోగించాలన్న ఫ్రెంచ్ మితవాద నాయకుల? డిమాండ్‌ను హిందూత్వ అనుకూల సోషల్ మీడియా అకౌంట్లు గట్టిగా సమర్థించాయి. వలసలు, శరణార్థులు ముఖ్యంగా ముస్లింలకు వ్యతిరేకంగా పోలండ్ అనుసరిస్తున్న విధానాలను అవి ఉటంకిస్తున్నాయి. మితవాద నాయకుడు అయిన పోలండ్ ప్రధానమంత్రి పోస్ట్ చేసిన ఒక వీడియోను ప్రస్తావిస్తూ ఫ్రాన్స్ పాలకులు అనుసరిస్తున్న 'ఉదారవాద విధానాలు' ప్రస్తుత సంక్షోభానికి కారణమని జీ న్యూస్ సైతం వ్యాఖ్యానించింది. కొసమెరుపు ఏమిటంటే హిందూత్వవాదులు వ్యక్తం చేస్తున్న ఈ పరిపూర్ణ మద్దతుకు ఫ్రెంచ్ మితవాద పార్టీలు, నాయకుల నుంచి ఎటువంటి ప్రతిస్పందన కానరావడం లేదు. భారత్‌లో తమకు లభిస్తున్న మద్దతు విషయం వారికి అసలు తెలిసినట్లే లేదు.

# తెలుగు రాష్ట్రాల్లో బిజెపి రాజకీయ క్రీడ

గత పదిహేను రోజులుగా బిజెపి తెలుగు రాష్ట్రాలలో సాగించిన రాజకీయ విన్యాసాలు వాటికి పరాకాష్టగా ప్రధాని మోడీ పర్యటన, ఇందుకు సమాంతరంగా కొన్ని ప్రాంతీయ పార్టీల పిల్లిమొగ్గలు అవకాశవాదానికి అద్దం పడుతున్నాయి. ఎవరు ఎవరితో కలుస్తున్నారు, ఏ దిశలో పయనిస్తున్నారు అనేదానిపై భిన్న సంకేతాలిస్తూ ప్రజలలో గందరగోళం పెంచుతున్నాయి. ఇదీ వాటి నైజం. మరోవైపున తన జాతీయ వ్యూహాలలో భాగంగా ఈ పార్టీల పట్ల తన వైఖరి గురించి బిజెపి కూడా ఉద్దేశపూర్వకంగానే తికమక సృష్టించింది. ఇంకా కొనసాగిస్తోంది కూడా. వాటివాటి అనుకూల మీడియాలు కూడా తమవైన ఊహాగానాలతో కల్పనా కథలతో కాలక్షేపం చేశాయి. వీటిలో దేనిపైనా వీటి నాయకులు ఇదమిత్థంగా ప్రకటన చేయకుండా అస్పష్టతకే బలం చేకూర్చడం ఇందులో భాగమే. బెంగళూరులో ఈ నెల మూడవ వారంలో జరిగే ప్రతిపక్షాల మలి విడత సమావేశం, బిజెపి ఆధ్వర్యంలో జరిగే ఎన్‌డిఎ విస్తృత సమావేశం వీటికి జాతీయ ప్రతిధ్వనిగా వున్నాయి.

తెలంగాణలో తాము అధికారంలోకి రాబోతున్నామని హడావుడి చేసిన బిజెపి బాగా ముందుగానే చేతులెత్తేయడంతో ఈ ప్రహసనం మొదలైంది. బండి సంజరు అధ్యక్షుడైనాక దూసుకుపోతున్నామనీ ఇతర పార్టీల నేతలు క్యూలు కడుతున్నారని పెద్ద హంగామా చేశారు. దుబ్బాక జిహెచ్‌ఎంసి, హుజూరాబాద్ ఎన్నికలలో విజయాలు ఇందుకు నిదర్శనాలుగా చెప్పబడ్డాయి. అయితే ఆ రెండు శాసనసభ ఉప ఎన్నికలలోనూ రఘునందన్, ఈటల రాజేందర్ గెలుపులు ప్రత్యేక పరిస్థితులలో లభించాయనీ, జిహెచ్‌ఎంసి లో సంజరు మతతత్వం రెచ్చగొట్టడంతో అధికంగా సీట్లు వచ్చాయని అందరికీ తెలుసు. అయినా కావాలనే ఈ హైప్‌ను పెంచుతూ రావడానికి కొన్ని మీడియా సంస్థలు వ్యూహాత్మకంగా కారణమైనాయి. ఆ ఊపులో కాంగ్రెస్ నుంచి వచ్చి చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ అసెంబ్లీకి రాజీనామా చేసి మునుగోడులో ఉప ఎన్నిక తీసుకొచ్చి భంగపడ్డారు. కాకపోతే ఇక్కడ వామపక్షాలు బలపర్చి వుండకపోతే టిఆర్‌ఎస్/బిఆర్‌ఎస్ గెలిచి వుండేది కాదని కూడా తేలిపోయింది. ఈ ఎన్నికకు కాస్త ముందుగా ఆపరేషన్ ఫాంహౌస్‌లో చిక్కిపోయిన బిజెపి బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవితను ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో భాగస్వామిగా ఆరోపించి దాడి చేసింది. ఈడీ ఆమెను పలుసార్లు విచారించింది. కవితనే గాక కెసిఆర్‌ను కూడా అరెస్టు చేస్తామన్న స్థాయిలో బండి సంజరు వంటి వారు రెచ్చిపోయి మాట్లాడారు. ప్రతిపక్షాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను కావాలని ఉసిగొలుపుతున్నారని బిఆర్‌ఎస్‌తో పాటు సుప్రీం కోర్టులో కేసు వాదించిన కాంగ్రెస్ రాష్ట్రంలో మాత్రం కెసిఆర్ ప్రభుత్వంపై చర్య తీసుకోవాలని విమర్శలు చేస్తూనే వచ్చింది. కర్ణాటక విజయం తర్వాత జోష్ పెరిగినట్టుగా దాడి తీవ్రం చేసింది. బిజెపి చేరికల కమిటీ ఎన్ని తంటాలు పడినా చెప్పుకోదగిన వారెవరూ చేరకపోవడం వాస్తవ పరిస్థితిని వెల్లడించింది. బిఆర్‌ఎస్ నుంచి నిష్క్రమించిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి వంటివారు కూడా కాంగ్రెస్ లోనే చేరడం బిజెపికి మరీ ఇబ్బందికరంగా మారింది. కెసిఆర్ కూడా తమకు రాజకీయ ప్రత్యర్థి కాంగ్రెస్ తప్ప బిజెపి కాదని పలుసార్లు ప్రకటించారు. కాంగ్రెస్ బిజెపి రెండింటిపైనా సమానంగా విమర్శలు చేసే ఆ పార్టీని పాట్నా సదస్సుకు ఆహ్వానించలేదు కూడా. బిజెపిపై కెసిఆర్ విమర్శల తీవ్రత తగ్గిందనే అభిప్రాయమూ పెరిగింది. ఆ దశలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు సమావేశమై కెసిఆర్‌ను కలసి ఎన్నికల విషయమై స్పష్టతకు రావాలని నిర్ణయానికి వచ్చాయి. బిజెపికి వ్యతిరేకంగా బిఆర్‌ఎస్‌తో కలసి పని చేస్తామని ప్రకటించిన కమ్యూనిస్టులు ఇప్పుడు కాంగ్రెస్‌తో చేతులు కలుపుతారని కూడా కొన్ని మీడియాలు రాశాయి. తాము బిజెపికి వ్యతిరేకంగా వుండాలనే బిఆర్‌ఎస్‌కు చెబుతామనీ, సీట్ల చర్చల కోసం తాముగా అడగబోమని కూడా ఉభయ పార్టీలు ప్రకటించాయి. నిజానికి కేరళలో సిపిఎం ఇప్పటికే విమర్శించినట్టుగా జాతీయ స్థాయిలో బిజెపిని ఓడించాలనే తన లక్ష్యానికి ఆ యా రాష్ట్రాలలో ప్రాంతీయ లౌకిక పార్టీల పట్ల తీసుకోవలసిన వైఖరికి మధ్య కాంగ్రెస్ సమతుల్య వైఖరి తీసుకోలేకపోవడం తెలంగాణ లోనూ వుంది. పైగా బిజెపి, బిఆర్‌ఎస్ ఒకటేనన్న వైఖరి ముదిరి మొన్న ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో రాహుల్‌గాంధీ దానికి బి-టీమ్‌గా ఆరోపించారు. సహజంగానే దీనిపై పాలక పార్టీ విరుచుకుపడి మీరిద్దరే ఒక టీమ్ అన్నట్టు ఎదురుదాడి చేసింది. ఈ మూడు పార్టీలూ తక్కిన ఇద్దరినీ ఒక టీమ్‌గా విమర్శించడం పరిపాటిగా మారింది. ఇవన్నీ ఎలా వున్నా బిజెపి రాష్ట్ర నాయకత్వంపై పార్టీలో అంతర్గతంగానే తీవ్ర అసంతృప్తి, అంత:కలహాలు పెరుగుతూనే వచ్చాయి. ఈటల రాజేందర్‌ను అధ్యక్షుడిని చేస్తారని ఒక లాబీ చాలా కాలంగా చెబుతూ వచ్చింది. దాన్ని మరో వర్గం వ్యతిరేకించడంతో మధ్యే మార్గంగా మళ్లీ కిషన్‌రెడ్డిని తీసుకొచ్చారు. అయితే ఈ లోగా విజయశాంతి, జితేందర్‌రెడ్డి, రాజగోపాలరెడ్డి, రఘునందనరావుతో సహా ప్రతి వారూ బహిరంగంగానే ధిక్కార స్వరం వినిపించారు. రఘునందన్ అయితే సంజరుకి రూ.వంద కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. నా వల్లనే పార్టీకి ఊపొచ్చిందని ఆయనా రాజేందర్ పోటీలు పడ్డారు. దాదాపు వారం సాగిన ఈ తంతు కాంగ్రెస్ కలహాలను కూడా మరపించింది. ఈ మొత్తం వ్యవహారం పదవుల కోసమే గాని వీరిలో ఎవరూ మత రాజకీయాలపై అభ్యంతరం పెట్టింది లేదు. బండి సంజరుని కేంద్రంలోకి తీసుకుంటారని కూడా దాదాపు నమ్మకంగా చెబుతున్నారు. తెలంగాణలో మొదలైన ఈ లొల్లి ఎ.పి కి పాకి అక్కడా అధ్యక్ష మార్పును తెరపైకి తెచ్చింది. సోము వీర్రాజుకు ఎసరు పెట్టింది. ఈ క్రమంలో సత్యకుమార్‌ను చేస్తారని ఒక లాబీ ప్రచారం నడిపింది. తనను తెలుగుదేశం అనుకూలుడుగా ప్రచారం చేసింది మరో వర్గం. టిడిపి నుంచి వచ్చి చేరిన సుజనా చౌదరి వంటి వారి పేర్లు కూడా వినిపించాయి. (సైడ్ లీడ్) చివరకు ఎన్టీఆర్ కుమార్తె దగ్గుబాటి పురంధేశ్వరిని అధ్యక్ష పదవిలో నియమించారు. రాష్ట్ర విభజన నిర్ణయం వరకూ కాంగ్రెస్‌లో వుండి తర్వాత బిజెపి లోకి మారిన ఆమె వ్యక్తిగతంగా, కుటుంబపరంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు సరిపడని వ్యక్తిగా భావిస్తారు. బిజెపితో మరోసారి పొత్తు పెట్టుకోవడం కోసం చంద్రబాబు ఆరాటపడుతూ అందుకోసం అమిత్‌షా, నడ్డాలను కూడా కలసి వచ్చిన నేపథ్యంలో ఈ నియామకం అందుకు విరుద్ధమైన సంకేతాలిచ్చింది. ఈ నిర్ణయం జరిగే సమయంలోనే ఎ.పి ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీలో వుండి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాలను కలిసి కొన్ని నిధులు విడుదల కావడం కూడా రాజకీయ జోస్యాలను రక్తికట్టించింది. గోదావరి జిల్లాల్లో వారాహి యాత్ర చేస్తున్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా ఈ పొత్తుల ముచ్చట గందరగోళం పెంచడానికి తన వంతు పాత్ర పోషించారు. ఏతావాతా బిజెపి ద్వంద్వ రాజకీయ క్రీడలో మూడు ప్రాంతీయ పార్టీలు పాచికలుగా ఉపయోగపడ్డాయి. ఎవరితో పొత్తు పెట్టుకోకుండానే అందరి మద్దతు తీసుకోవచ్చనే బిజెపి వ్యూహానికి భూమిక కల్పించాయి. అయితే ఇప్పటికీ ఈ విషయంలో అంతిమ నిర్ణయం మిగిలే వుంది. ఎన్‌డిఎ సమావేశానికి టిడిపి వెళుతుందని కూడా అనుకూల ఛానళ్లు హడావుడి చేసినా చివరకు ఆహ్వానం రాలేదని ఆ పార్టీయే ప్రకటించాల్సి వచ్చింది. పంజాబ్‌లో అకాలీదళ్ విషయంలోనైతే తాము మళ్లీ ఎన్‌డిఎలో చేరబోమని వారే ప్రకటించారు గాని టిడిపి మాత్రం ఆ పనిచేయడానికి సిద్ధంగాలేదు. వైఎస్ షర్మిల పార్టీ బిజెపికి దగ్గరైనట్టు ఒక దశలో కనిపించగా తర్వాత కాంగ్రెస్‌లో కలసిపోతుందని, లేదంటే చేతులు కలుపుతుందని కథనాలు కూడా ఎ.పి, తెలంగాణలలో శీర్షికలయ్యాయి. ఎ.పి లో జగన్‌పై ఆమె రాజకీయంగా పోరాడుతుందని కూడా ఆ మీడియా కథనాలిచ్చింది. తాను తెలంగాణకే పరిమితమంటూ ఖండన విడుదల చేసిన షర్మిల కాంగ్రెస్‌తో బంధం విషయం మాత్రం తేల్చలేదు. అయితే వైఎస్ జయంతికి సోనియా గాంధీ ఇడుపులపాయ వస్తారనే వార్తలు నిజం కాకపోవడంతో ఈ కథలు కూడా తేలిపోయినట్టే. సీనియర్ నాయకుడు కెవిపి రామచంద్రరావు వంటివారు కూడా బలపర్చిన ఈ కథనం ఎందుకు విఫలమైందో లేక మరేదైనా మార్పు వుందో చూడవలసిందే. అయినా ఆమె ప్రభావం చాలా పరిమితమే అన్నది ఒకటైతే పాలేరులో పోటీపైనే దృష్టి పెట్టే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది. తెలంగాణలో టిడిపి, జనసేనలతో పొత్తు ప్రసక్తి లేదని కూడా బిజెపి ప్రకటించింది. చివరగా ప్రధాని మోడీ పర్యటన తరుణంలో బిఆర్‌ఎస్ నాయకుడు కెటిఆర్ మరోసారి ఆయనపై విమర్శలు సంధించారు. ఈ పర్యటనలో అధికారిక కార్యక్రమాలలో కూడా ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొనలేదు. బహిష్కరిస్తున్నట్టు ఆ పార్టీ ప్రకటించింది. తమ పార్టీ సభల్లో ప్రధాని కెసిఆర్ ప్రభుత్వం అవినీతి మయమని తీవ్రంగా దాడి చేశారు. ఇటీవల మధ్యప్రదేశ్, మహారాష్ట్ర సభలలోనూ ఆయన కెసిఆర్ కుటుంబ అవినీతి ఆరోపణలంటూ ప్రస్తావించారు. అవినీతి కోసమే ఢిల్లీ, తెలంగాణ ప్రభుత్వాలు సహకరించుకుంటున్నాయని ఆప్‌ను కూడా రంగంలోకి తెచ్చారు. ప్రతిపక్షాల జాతీయ సమావేశం జరగనున్న నేపథ్యంలోనే మోడీ ఇవన్నీ మాట్లాడారనేది స్పష్టమే. ఒక విధంగా ఇది బిఆర్‌ఎస్ వారితో కలిసివున్నట్టు కాంగ్రెస్ చేసే ఆరోపణకు సమాధానం కూడా. మోడీతో పాటు సభలో పాల్గొన్న నేతలు కూడా బిఆర్‌ఎస్‌తో కలిసే ప్రసక్తిలేదని మరీ మరీ చెప్పారు. ఈ విధంగా తెలంగాణ రాజకీయ దృశ్యం మళ్లీ యథాస్థితికి వచ్చినట్టే. కానీ కాంగ్రెస్ మాత్రం తన ఆరోపణ కొనసాగిస్తుంటే బిఆర్‌ఎస్ ఈ ఉభయులనూ కలిపి ఖండిస్తున్నది. శాసనసభ ఎన్నికలు సమీపించిన సమయంలో బిజెపి అంతర్గత సంక్షోభంలో చిక్కుకోవడం ముందే ఓటమిని అంగీకరించిన చందంగా వుంది. అయినా తామే గెలుస్తామని హడావుడి సాగిస్తూనే వుంది. కాంగ్రెస్ దూకుడు పెరిగినా విజయం సాధించే స్థాయిలో వుందా అనేది ప్రశ్నార్థకమే. ఇక బిఆర్‌ఎస్ తాజా పరిణామాల దృష్ట్యా ఏ విధమైన కార్యాచరణ స్పష్టత ఇస్తుందోనని పరిశీలకులు ఎదురు చూస్తున్నారు. ఎ.పి లో బిజెపి ప్రభావం నామమాత్రమైనా మూడు ప్రాంతీయ పార్టీలూ అనుకూలంగానే వున్నందున ఎలాంటి రాజకీయ కుయుక్తులకు పాల్పడుతుందనే విషయంలో అప్రమత్తంగా వుండాల్సిందే. ఎన్నికల్లో తాము ఒంటరిగానే పోటీ చేస్తామని ఎప్పటిలాగే వైసిపి చెబుతున్నా ఇతర కోణాలు చూడవలసిందే. ఇవన్నీ ఒకటైతే ముందస్తు లేదా జమిలి ఎన్నికలంటూ బిజెపి సృష్టించే సందేహాలు కూడా అస్పష్టత పెంచుతున్నాయి. ఈ మొత్తం కమలం కమాల్ ఇప్పట్లో తేలదేమో!



## నదిలేని ఊరి నుంచి ...

ఆ ఊరు నుంచి క్రితం ఏడు కొందరు
వెళ్లిపోయారుజి
ఈసారి అతని వంతు వచ్చింది
మునుపు వెళ్లినవాళ్లలాగే అతనూ
కదిలి వెళ్లిపోతుంటే -
ఎవరిదో తెలిసిన గొంతే ఎక్కడనుంచో
వినిపించింది!
ఆగి చుట్టూ చూశాడు ...
ఎవరూ కనిపించకపోయేసరికి
మళ్లీ నడక మొదలుపెట్టాడు
ఎవరో మళ్లీ పిలుస్తున్నారా?
పిలిచినట్టే అనిపించి ఆగి మళ్లొకసారి
చుట్టూ పరికించాడు
లేరు, పిట్ట మనిషైనా కనిపించలేదు !
ఇక వెనక్కి తిరగడానికి మనసొప్పక
ముందుకే నడిచాడు
అతను నడిచిన తోవంతా నీళ్లులేని
ఎండిన నది పరుచుకుని వుంది
ఇంతవరకూ అతనిని పిలిచినది నదో
వూరిని వదిలి వెళ్లిపోతున్నాడని తెలిసి
బోరున ఏడ్వలేక
లోలోపలే కుమిలిపోతున్న
అతనో
ఆ ఊరి నుంచి ఇంకొంతమంది
రెప్పలు మూసిన నది వొడ్డున అతని
వెనుకే



నడుస్తున్నారు !

**– బాల సుధాకర్**

# నల్లమల అడవిలో కోటి విత్తనాలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా కలెక్టర్







కారంపూడి..జులై09..ప్రజాపాలన... ప్రతినిధి: పర్యావరణాన్ని రక్షించవలసిన బాధ్యత మనందరి పై ఉందని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి. శివశంకర్ అన్నారు. ఆదివారం ప్రకృతి ప్రియుడు కోమెర. అంకారావు (జాజి ) ఏర్పాటు చేసిన కోటి విత్తనాలు నాటే కార్యక్రమం కారంపూడి వద్ద గల నల్లమల్ల అటవీ ప్రాంతంలో జరిగింది. ఈ కార్యక్రమనికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సహజంగా మొక్కల గురించి మనం పుస్తకాల ద్వారా తెలుసుకుంటామని కాని పల్నాడు ప్రాంతానికి చెందిన కోమెర. అంకారావు మొక్కల పై అధ్యయనం చేసి వాటి గురించి విద్యార్థులకు వివరిస్తూ పర్యావరణం పై ఆయన చేస్తున్న కార్యక్రమలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ అన్నారు. అడవిలో మొక్కలు పెంచలనే ఉద్దేశంతో జాజి చేపడుతున్న కార్యక్రమం గొప్పదని అయన అన్నారు. నేటి యువత కోమెర. అంకారావు ను ఆదర్శంగా తీసుకొని పర్యావరణన్ని కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని ఒకేసారి కోటి విత్తనాలు నాటడం అనే కార్యక్రమం ఎంతో కష్టం అయినప్పటికీ కోమెర. అంకారావు కృషితో అది సాధ్యమైందని అయన అన్నారు. అడవిలో ఉండే ప్రతిఒక్క మొక్క ఔషాదానికి ఉపయోగపడుతుందని మనకు తెలియని విషయాలు కూడా అంకారావు తెలుసుకొని భవితరాలకు మొక్కల గురించి చాటి చెప్పలనే ఉద్దేశం ఈ మహెూత్తర కార్యక్రమన్ని అయన ఏర్పాటు చేయటం ఈ కార్యక్రమంలో తనను కూడా భాగస్వామ్యం చేయటం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. అనంతరం పర్యావరణం మొక్కల పెంపకం పై కస్తూరిభాయి పాఠశాలకు చెందిన విద్యార్థినిలతో కలెక్టర్ కొద్దీసేపు ముచ్చటించి మొక్కల పెంపకం గురించి వారికీ వివరించారు. అనంతరం కోమెర. అంకారావు తో కలిసి నల్లమల అడవి ప్రాంతంలో విత్తనలను చల్లడం జరిగింది. అనంతరం పక్షులకు అవసరమైన ఆహార విత్తనాలను కూడా ఈ సందర్భంగా కలెక్టర్ చల్లారు. అనంతరం కోమెర. అంకారావును జిల్లా కలెక్టర్ శివశంకర్ దుస్సాలువతో ఘనంగా సత్కరించి అంకారావు ఇంటిని సందర్శించి కుటుంబసభ్యులతో కొద్దీసేపు చర్చించి యాభై వేల నగదును అందించారు. ముందుగా కారంపూడి చేరుకున్న కలెక్టర్ లోతేటి. శివశంకర్ మంత్రాలమ్మతల్లి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కారంపూడి మండలనికి చెందిన అధికారులు కలెక్టర్ కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పి హెచ్ సి వైద్యశాలకు చేరుకొని అదనపు ఆరోగ్య కేంద్ర నూతన బిల్డింగ్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అయన పరిశీలించి స్థలన్ని పి హెచ్ సి కి కేటాయించేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పర్యటన సందర్భంగా కారంపూడి సిఐ దార్ల. జయకుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ రామాంజనేయులు పటిష్ట బందోబస్త్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి. శ్రీనివాస్ యాదవ్, ఎంపీడిఓ శ్రీనివాసరెడ్డి, పి. హెచ్. సి వైద్యఅధికారి దుర్గరావు, పంచాయతీ విస్తరణ అధికారి సత్యప్రసాద్, అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు, పలువురు ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహానేత రాజన్న లేని లోటు ఏనాటికి తీర్చలేనిది: సర్పంచ్ వేల్పుల పద్మకుమారి



పెనుగంచిప్రోలు జూలై9 ప్రజాపాలన ప్రతినిధి:దివం గత ముఖ్యమంత్రి పేద బడుగు బలహీన వర్గాల పె న్నిధి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి కార్యక్రమాలలో భాగంగా ఆదివారం పెనుగంచిప్రోలు సత్రం సెంటర్ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి వి గ్రహానికి మరియు చెరువు కట్ట బజారులో ఉన్న వై యస్సార్ విగ్రహాలకు మేజర్ గ్రామ పంచాయతీ స ర్పంచ్ వేల్పుల పద్మ కుమారి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నివాళు లర్పించారురాష్ట్ర వైఎస్ఆర్సిపి సీని యర్ నాయకులు వేల్పుల రవికుమార్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి లే ని లోటును ఎవరు తీర్చలేరని ఆయన వారసుడిగా మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహ న్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కో సం రెండు అడుగులు ముందుకు వేసి అనేక రకాలైన సంక్షేమ పథకాలను నేరుగా వారి ముంగిటలోకి తీ సుకువస్తున్నారని చెప్పారు ఈ పథకాల ద్వారా చేకూ రిన లబ్ధిని బడుగు బలహీన వర్గాల మహిళలు ఆస రాగా చేసుకుని వారి జీవన ప్రమాణాలను మెరుగుగా పెంపొందించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోమండల మహిళా సమాఖ్య అధ్యక్షు రాలు కాకాని పద్మ . ఉప సర్పంచ్ బాడిస పాపారావు . వార్డు సభ్యులు వేల్పుల మాధవి . బండి నాగమణి . బత్తుల పద్మ చేని సునీత . కెవిఆర్ జడ్పీహెచ్ఎస్ పే రెంట్స్ కమిటీ చైర్మన్ బత్తుల వెంకటనర్సు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు అభి మానులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ భవన్ నందు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సమావేశం



తిరుపతి ప్రజా పాలన న్యూస్: తిరుపతి అంబేద్కర్ భవనందు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ ఇన్చార్జి అజయ్ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో నేషనల్ హెూమోరైట్స్ కౌన్సిల్ యొక్క ప్రాధాన్యత, విధి విధానాలు ,కార్యచరణ రూపంలో కొన్ని విషయాలు తెలియజేశారు, మరియు బుక్లెట్లు అందజేశారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ లక్ష్మీకాంత్, తిరుపతి జిల్లా గౌరవ అధ్యక్షులు మునిరత్నం, నేషనల్ హెూమిరైట్స్ కౌన్సిల్ మీడియా సెక్రెటరీ రమేష్ బాబు, సుబ్రహ్మణ్యం (సుబ్బు), తడ మండలం ప్రెసిడెంట్ గోపి, తడ రూరల్ ప్రెసిడెంట్ బాలాజీ, వరదయ్యపాలెం మండలం ప్రెసిడెంట్ జనార్ధన్ , సులూరుపేట సెక్రటరీ రమణయ్య, నాయుడుపేట ప్రెసిడెంట్ సావిత్రమ్మ ,భాస్కర్, శ్రీకాళహస్తి డివిజన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, స్టేట్ సెక్రటరీ రమేష్ నాయుడు , ఎన్ హెచ్ ఆర్ సి సోషల్ మీడియా ఛానల్ సెక్రటరీ, మొదలగు సభ్యులందరూ పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో వనరులను దోచుకుని జేబులు నింపుకుంటున్నారు

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 9 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట నియోజకవర్గంలో సహజ సిద్ధంగా ఏర్పడిన వనరులను దోచుకుని స్థానిక అధికార పార్టీ నాయకులు జేబులు నింపుకుంటున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆరోపించారు.నరసరావుపేట మండలంలోని గోనెపూడి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగతుందని నరసరావుపేటలో మట్టి మాఫియా జోరుగా కొనసాగుతుందని ములకలూరు వద్ద ఇరిగేషన్ కాలువలో అక్రమంగా మాట్టి తవ్వకాలు జరుపుతున్నా అధికారులు మిన్నకుండిపోయారని ఆరోపించారు.గోనెపూడి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపడతున్న ప్రజావ్యతిరేక విధానాలు,అధిక పన్నులు,విధ్యుత్ బిల్లులు తదితర అంశాల పై వివరించారు.రానున్న ఎన్నికల్లో తెలగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టి కృషితో పని చేయాలని ఎన్నికలు ఎప్పుడొచ్చినా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం చేయడం జరుగుతుందని తెలిపారు.టీడీపీ హయాంలో 34% ఉన్న బిసిల రిజర్వేషన్లు వైసీపీ అధికారంలోకి రాగానే 24% తగ్గించారని 16800 స్థానిక సంస్థల పదవుల్ని బీసీలకు లేకుండా చేసి బిసిలకు అన్యాయం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కడియాల వెంకటేశ్వరావు,బండారుపల్లి విశ్వేశ్వరరావు,కడియాల రమేష్తాండవ కృష్ణ,కడియం కోటి సుబ్బారావు,జాగార్లమూడి హనుమంతరావు,వసంత ఎల్లమంద,ఇండ్లమూరి ప్రసాద్,కంటూ సాంబశివరావు,మేకల అప్పారావు,మక్కెన సురేష్,మనం మంగరావు,చిన్న గోవింద్,ఏసు రత్నం,వెంట్రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల సమస్యపై జనసైనికుల మహా పాదయాత్ర




ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు ఈరోజు కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామం నుంచి తాళ్లపూడి మండలం ప్రక్కిలంక వరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు ధర్మవరం గ్రామ అధ్యక్షులు కడిమి శీను బాబు, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గాయత్రి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మహా పాదయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగింది,కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో రహదారుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నాయి,మరీ ముఖ్యంగా కొవ్వూరు మండలం ధర్మవరం నుండి ప్రక్కిలంక వరకు అయితే రాత్రుళ్ళు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది,ప్రజల సమస్యలు పరిష్కరించాలని సదుద్దేశంతో ప్రభుత్వం కళ్ళు తెరవాలని,అలాగే మా నాయకులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ జన సైనికులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు,ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు కొప్పాక విజయ్ కుమార్ ,కొర్లపాటి శీతల, ఏడిద వీర రాగవులు, సుభాషిని ఉత్తమ రైతు పుప్పాల సత్యనారాయణ పెద్దవం గ్రామ అధ్యక్షులు నామన చిన్న బురయ్య మండల ప్రధాన కార్యదర్శి పెరుగు శివ గారు మండల సంయుక్త కార్యదర్శి కాపకాయల సతీష్ కార్యదర్శి కొక్కిరపాటి పృథ్వి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది

## నమ్మిన సిద్ధాంతాలకు కుట్టు బడిన వ్యక్తి అడపా బాబ్జీ: మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ : నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడుతూ తప్పును తప్పుగా మాట్లాడే అడపా వెంకటరమణ(బాబ్జీ) లాంటి మంచి వ్యక్తులు రాజకీయాల్లో అరుదుగా ఉంటారన్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. ఆదివారం స్థానిక గుడివాడ క్లబ్లో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ అడపా వెంకటరమణ (బాబ్జీ) 55వ జయంతి సందర్బంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన వైద్యశిభిరాన్ని మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరావు(నాని) ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏ పదవిలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చే వ్యక్తులలో బాబ్జీ ఒకరన్నారు. తోలుత వైకాపా కార్యలయంలో అడపా బాబ్జి జయంతి వేడుకలును నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వైసీపీ పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్(పసి), స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, వైసిపి నాయకులు కొంకితల ఆంజనేయప్రసాద్, వెంపటి సైమన్, మాదాసు వెంకటలక్ష్మి, అడపా పండు, శేఖర్, పంచకర్ల వెంకట్, తోట శివాజీ వైఎస్ఆర్సిపి నాయకులు, బాబ్జి అభిమానులు పాల్గొన్నారు.

## అపూర్వ కలయికలో ఎన్నో తీపి జ్ఞాపకాలు: టౌన్ హైస్కూల్ ఉపాధ్యాయులు




గుడివాడ : ఏరా.. ఏం చేస్తున్నావ్.. ఎలా ఉన్నావ్...ఎక్కడ ఉంటున్నావ్... అని తోటి విద్యార్థులు, మాస్టారూ బాగున్నారా..అని గురువుల్ని ఆప్యాయంగా శిష్యుల పలకరింపులతో అపూర్వ కలయిక ఆధ్యాంతం ఉత్సాహంగా కొనసాగింది. 35 క్రితం పదోతరగతిలో విద్యను అభ్యసించిన సహచరులు, విద్యా బోధన చేసిన గురువుల పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనానికి యన్జిఆర్కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల(టౌన్హైస్కూల్) 1987-88 పుర్వవిద్యార్థుల కలయిక ఆదివారం స్థానిక రాజేంద్రనగర్లోని టౌన్హైస్కూ వేదికగా నిలిచింది. విద్యార్థులు ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఆటపాటలతో అపూర్వ కలయికకు వన్నె తెచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యా బుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు అధిరోహించేందుకు దోహదపడిన గురువులను సత్కరించారు.ఈ సందర్భంగా గురువులు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ముక్తేశ్వరరావు, రంగరావు, ప్రసాద్, సూర్యనారాయణలను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యమ్రాన్ని వీక్షించేందుకు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన పూర్వవిద్యార్థులను పలువురు అభినందించారు.

## కురువ కులస్తులకు కర్నూల్ పార్లమెంట్ మరియు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి

**కురువ యువజన సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామకృష్ణ**



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : వచ్చే ఎన్నికల్లో కర్నూలు జిల్లాకు2ఎమ్మెల్యే ఒక ఎంపీ టికెట్ల అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలని కురువ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె రామకృష్ణలి మదాసిమదారి కురువ హకుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న సంఘం జిల్లా ట్రెజరరీ వెంకట్ రాముడులికురువ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండా శ్రీనివాసులులిలిడిమాండ్ చేశారు ఆదివారం కర్నూలు నగరంలోని బీసీ భవన్ లో కురువ యువజన సంఘం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కురువ కులస్తులకు కర్నూలు జిల్లాలో ఒక ఎంపీ మరియు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతామని కులస్తులను ఓటు బ్యాంకు గామాత్రమే రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీ స్థాయిలోనే వారికి పదవి ఇస్తున్నారని చట్టసభల్లో పంపించడానికి ఏ రాజకీయ పార్టీ ముందుకు రావడంలేదని వారు ఆవేదన చెందారువారు శబ్దాలుగా కురువలురాజకీయ పార్టీలు జెండాలు మోస కార్యకర్తలకు మాత్రమే చూస్తున్నాయని వారికి ఎమ్మెల్యే ఎంపీ సీట్లు కేటాయించడానికి ముందుకు రావడంలేదని వచ్చే ఎన్నికల్లో కురువలకు అసెంబ్లీ పార్లమెంటు సీట్లు ఇవ్వకుంటే రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు యువజన సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి కురువ కులస్తులను ఐక్యం చేయడానికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని కోర ఈ కార్యక్రమంలో కురువయువ నాయకులు శ్రీనివాసులు కురువ యువ నాయకులు బత్తిన భరత్ వినోద్ కరణం యుగంధరువ యువ నాయుకులువెంకటేష్ కుల స్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు

## ఎస్.ఎఫ్.ఐ ఆదోని నూతన పట్టణ కమిటీ ఎన్నిక: ఎస్ఎఫ్ఐ




ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : విద్యారంగ సమస్యల పరిస్కారం కోసం ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, తెలిపారు. ఆదోని పట్టణంలో స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు జనరల్ బాడీ సమావేశం అనంతరం ఎస్.ఎఫ్.ఐ ఆదోని పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం కోసం ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పని చేస్తుందని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఆదోని పట్టణ నూతన కమిటీ 18 మందితో ఆదోని పట్టణ నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన పట్టణ కమిటీ అధ్యక్షులు గా భరత్, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులుగా గౌస్ నాగరాజు, గణేష్, పట్టణ సహాయ కార్యదర్శులుగా పవన్, శశిధర్ కమిటీ సభ్యులుగా, 12మంది ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, పిలుపుతో పాటు ఆదోని పట్టణంలో డిగ్రీ కళాశాల భవనం నిర్మించేంతవరకు అదే విధంగా, నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా, ఎయిడెడ్ విద్యా సంస్థలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, స్థానిక విద్యా రంగ సమస్యల పరిష్కారం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు

## నంద్యాల గుడ్ షెప్పర్డ్ ప్రైవేట్ స్కూల్ గుర్తింపును శాశ్వతంగా రద్దు చేసి, చర్యలు తీసుకోవాలి

**రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ ఉమ్మడి జిల్లాల నేతలు**



నంద్యాల ప్రజాపాలన ప్రతినిధి :స్పెషల్ ఫీజు , అడ్మిషన్ ఫీజు , టెస్టులు , బుక్కులు , అంటూ రకరకాల పేర్లతో కార్పొరేట్ స్కూల్లను మించి ఫీజులు వసూలు.వ్యాపార సముదాలను తలపించేలా పాఠశాల ప్రాంగణం.ఎవరైతే మాకేంటీ.?మా రూపే సప'రేటు' అన్న చందంగా గుడ్ షెప్పర్డ్ పాఠశాల తీరు.విద్యార్థులకు ఏదైనా సమస్య జరిగితే అంతా మేము భరిస్తామనీ హడావిడీ , తరువాత పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్న యాజమాన్య వైఖరి.గుడ్ షెప్పర్డ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేపడుతాం:– రాయలసీమ విద్యార్థి , యువజన సంఘాల జేఏసీ నేతలు రాగిరి చంద్రప్ప , శ్రీరాములు , రామచంద్రుడు , రామకృష్ణ , రాజునాయుడు , వేణుమాధవ రెడ్డిలు హెచ్చరిక.పేద విద్యార్థుల నుండి చదువుల పేరుతో , అడ్మిషన్ ఫీజులు , స్పెషల్ ఫీజుల రకరకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ , మాకు ప్రభుత్వ నిబంధనలు వర్తించవు అంటూ ఫీజుల దోపిడీ చేస్తున్న నంద్యాల గుడ్ షెప్పర్డ

## నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇన్సూరెన్స్ పరిహారం చెల్లించాలి..: ఏపీ రైతు సంఘం



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : ఈ దినం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి గారు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు పత్రిక సమావేశంలో మాట్లాడారు. గత ఏడాది ఇన్సూరెన్స్ పరిహారాన్ని ఈ దినము రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో విడుదల చేశారు. అయితే 50 లక్షలు మంది రైతులు రాష్ట్రవ్యాప్తంగా పంటల నష్టపోతే కేవలం 10 లక్షల మంది రైతులకు ఒకవెయ్యి170 కోట్లు రూపాయలు మాత్రమే విడుదల చేయడం జరిగింది. గత సంవత్సరం 13 లక్షల మందికి రెండువేల 900 కోట్లు రూపాయలు బీమా పరిహారం కింద రైతులకి అందించారు. అంటేదాదాపు ఒక వేయి ఎనిమిది వందల కోట్ల రూపాయలు తక్కువగా రైతులకు అందించి భీమా సంస్థలుకు ఆ మొత్తాన్ని మళ్లించారు. అలాగే రెండు వేలు ఇరవై సంవత్సరం లో పది హేడు వందల కోట్ల రూపాయలు వైఎస్సార్ బీమా పరిహారం కింద రైతులకి అందించారు. ఈ ఏడాది మాత్రం %జూఎ% ఫసల్ బీమా పథకం తో అనుసంధానము చేయడం వల్ల లక్షలాది మంది రైతులు రాష్ట్రవ్యాప్తంగా బీమా పరిహారం అందకుండా పెద్ద ఎత్తున నష్టపోయారు. కావున వెంటనే పంట నష్ట పోయిన రైతులకు బీమా పరిహారం కింద ఎకరాకు 20వేల నుండి 30వేల రూపాయల వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కోరారు. బీమా పథకం అమలు లోపాభీష్టంగా ఉన్నదని అన్నారు. కావున వెంటనే పునః పరశీలన చేయాలని డిమాండ్ చేశారు.

## ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటూరు జిల్లా అధ్యక్షులుగా పంచుమర్తి లక్ష్మి భీమేష్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 9 (ప్రజాపాలన ప్రతినిధి): జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు గుంటూరు జిల్లా అధ్యక్షులుగాపంచుమర్తి లక్ష్మీ భీమేష్ ను ఎన్నిక చేసి నియామక పత్రం ఆర్ కృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ మారేష్రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల బేబీ రాణి చేతుల మీదగా నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ పంచుమర్తి లక్ష్మీ భీమేష్ బీసీ సంఘం బలోపేతానికి కృషి చేయాలని చట్టసభలలో 50% రిజర్వేషన్ కోసం పోరాటానికి బీసీలను సంసిద్ధం చేయాలని తెలియజేశారు. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ బీసీల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేయాలని ఆర్ కృష్ణయ్య స్ఫూర్తితో బీసీ భావజాలన్నీ తెలియజేశారు గుంటూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు కమిటీలు వేసి బీసీ సంఘాన్ని బలోపేతం చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పంచుమర్తి లక్ష్మీ భీమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు గుంటూరు జిల్లా అధ్యక్షులు బాధితులను నన్ను ఎన్నిక చేసినందుకు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కి రాష్ట్ర అధ్యక్షులు మారేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆర్ కృష్ణయ్య ఆశీస్సులతో రాబోయే రోజుల్లో గుంటూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు కమిటీలు వేసి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బీసీ సంఘాన్ని బలోపేతం చేస్తానని తెలియజేస్తున్నాను రాబోయే రోజుల్లో గుంటూరు జిల్లా వేదికగా పదివేల మందితో బీసీ గర్జన నిర్వహిస్తామని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా పంచుమర్తి లక్ష్మీ భీమేష్ కు వేముల బేబీ రాణి శుభాకాంక్షలు తెలియజేశారు పల్నాడు జిల్లా అధ్యక్షులు ఓర్చు బాలా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓ ఆంధ్రుడా నీలి రాజ్య స్థాపనకు కదలి రండీ



పల్నాడు జిల్లా బ్యూరో .సత్తనపల్లి .జూలై 9 (ప్రజాపాలన ప్రతినిధి): ఆర్థిక, సామాజిక, రాజకీయంగా దోపిడీకి గురవుతున్న ఓ ఆంధ్రుడా నీలి రాజ్యా స్థాపనకు కదలి రావాలి లిజై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్లి పిలుపునిచ్చారు. ఆదివారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జై భీమ్ భారత్ పార్టీలి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సహజ సంపదను కొల్లగొట్టం నుంచి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. మాది, కుల, మత, ఆధిపత్య పార్టీ కాదని సమ సమాజ స్థాపన కోరుకునే మానవతా పార్టీ అన్నారు. అంబేడ్కర్ కలలు కన్న సుపరిపాలన అందించేందుకు ఉవ్వెత్తిన ఎగసిపడే ఉద్యమ కెరటంలా కదలి రావాలి సూచించారు. పార్టీ తరుపున సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న తన గోడ పత్రికలను శనివారం కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత లిజడ శ్రావణ్ కుమార్లి ఆవిష్కరించారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు జడ కమల్ కుమార్, మహంకాళి వెంకట్రావ్, ధార సుధాకర్, జమళ్ళమూడి శ్రీనివాస్, కురవడి వెంకట్, పద్మారావు, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు మెడికొండ జయకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరబాబు, చవల కృష్ణా ఆంజనేయులు, రాజకీయ వ్యవహారాల కమిటీ రాష్ట్ర చైర్మన్ ఏనుగుపల్లి కృష్ణా, జగ్గారపు మల్లిఖార్జున రావు, జర్రిపోతు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లా ధర్మవరం చేనేత వస్త్రా వ్యాపారలను చిత్రహింసలకు గురి చేయడం దుర్మార్గమైన చర్య: పంచుమర్తి లక్ష్మీభీమేష్



పల్నాడు బ్యూరో. నరసరావుపేట. జూలై 9 (ప్రజా పాలన ప్రతినిధి): విజయవాడ ఆలయ సిల్క్ హౌస్ అవినాష్ సరుకు ఇచ్చిన ధర్మవరం వారి పట్ల వ్యవహరించిన తీరు చాలా దుర్మార్గమైన చర్య తక్షణమే ఈ చర్యకి కారణం ఐన ఆలయ సిల్క్స్ యాజమాన్యం అవినాష్ ని అరెస్ట్ చేసి తక్షణమే అదుపులోకి తీసుకోవాలి, లేని యడల ఈ రాష్ట్ర ప్రభుత్వం పై ముఖ్యముగా విజయవాడ లో వ్యాపారం చేస్తూ సొమ్ము లు ఇవ్వకుండా ఇటువంటి బెదిరింపులచర్యలు అనేవి చెడు ప్రభావం పడుతుంది అనుటలో సందేహం లేదు. విజయవాడ లో ధర్మవరం చేనేత కార్మికులపై చేసినదాడి మరియు చేనేత వ్యాపారస్తులను ఆనంద్, శశి, అవమానించిన అంశాన్ని యావత్ చేనేతకులం పై దాడిగా నేను భావిస్తున్నాను అని బి. సి. నాయకులు పంచుమర్తి పేర్కొన్నారు. ఒక వైపు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు బి. సి. లకు అండగా ఉన్నాను అని చెపుతుంటే కొంతమంది వ్యక్తులవల్లనే ప్రభుత్వం కి చెడ్డ పేరు తెస్తున్నారు అని అన్నారు. దీని నివారణకు ఆలయ సిల్క్ హౌస్ ఓనర్ పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా బుద్ధి చెప్పాలి బాధితులకు రావాల్సిన బకాయిలు వెంటనే వచ్చే విధంగా చూడాలన్నారు.ప్రభుత్వం మంచి ధోరణి తో చేనేత వ్యాపారులకు అండగా ఉండాలి అని రాబోయే రోజుల్లో రాయలసీమ లో కోస్తా ఆంధ్రప్రదేశ్, ఉత్తరాంధ్ర లో ఉన్న చేనేతలు ఐక్య (జె. ఎ. సి )కార్యక్రమం తో ఇటువంటి సంఘటనపై ప్రజల్లో చైతన్యం చేస్తాము అని తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జులై 9 ప్రజా పాలన ప్రతినిధి:మండలం లోని లింగాలపాడు గ్రామంలో శ్రీ సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శాసనసభ్యులు మొండితోక జగన్ మోహ న్ రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సంస్థలు ఏర్పాటు చే స్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు స్వచ్ఛంద సంస్థలు ముందుకొ చ్చి గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వ హించి నిరుపేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిం చడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రా మ సర్పంచ్ బొల్లినేని పద్మజ, ఎంపీటీసీ గరిమిడి నర సింహారావు, శ్రీ లక్ష్మీ పేరంటాలమ్మ తల్లి ఆలయ చైర్మ న్ పారుపల్లి హరిబాబు, బొల్లినేని శ్రీనివాసరావు, స త్యసాయి సేవా సంస్థ ప్రతినిధులు కొమరగిరి శ్యామ్ ప్రసాద్, ఉప్పుటూరి వాసుదేవరావు, టి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు: మాజీ ఎమ్మెల్యే తంగిరాల



నందిగామ జూలై 9 ప్రజాపాలన ప్రతినిధి: ప ట్టణంలోని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఒక ప్ర కటనలో మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఆమెపై వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారని ఇలాంటి వ్యక్తిగత విమర్శలు మంచిది కాదని హితవు పలి కా రు దివంగత నేత పుట్టినరోజు నాడు మాట్లాడాల్సిన విషయాలు కూడ మరిచి, వివేకం కోల్పోయి ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ప్రతిపక్ష నాయకురాలిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు పని అన్నారు జ యంతి కార్యక్రమంలో ఏ విషయాలు మాట్లాడాలన్న కనీస విజ్ఞత కూడా లేకుండా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ సంస్కార రహితంగా చేసిన వ్యాఖ్య లను ఆమె తీవ్రంగా ఖండించారు.వ్యక్తిగత విమర్శలు రాజకీయాల్లో ఆరోగ్యకరమైన సాంప్రదాయం కాదని భావించి మేము ఆ విషయాల జోలికి వెళ్లడం లేద న్నారునందిగామ రూపురేఖలు మారింది మీ అవినీతి దాహంలో, దురాక్రమణాల్లో, పెరిగిన మీ బినామీ ఆ స్తుల్లో మాత్రమే కానీ అభివృద్ధిలో కాదన్నది ప్రజలకు స్పష్టంమైన విషయంమీకు ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజు చేరువలోనే ఉంది మిగిలి ఉన్న ఈ కొద్ది రోజు లైనా ఇలాంటి నిరుపయోగమైన విమర్శలు కట్టిపెట్టి పనికొచ్చే పనిలేవైనా చెయ్యండని హితవు పలికారు

## రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా 12వ వార్డు ఇన్చార్జి గాబ్రియల్ ఆధ్వర్యంలో గ్రైండర్సు. తోపుడు బండ్లు పంపిణీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 9 (ప్రజాపాలన ప్రతినిధి.): వైయస్ రాజశేఖం రెడ్డి 74వ జయంతి సందర్భంగా 12వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గంటేనపాటి గాబ్రియల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సహకారంతో 12 అవార్డు ప్రజలకు గ్రైండర్స్ తోపుడు బండ్లు పంపిణీ చేశారు. 12 అవార్డులో షాలిమ్మ నగర్ లో కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో ముఖ్యమంత్రి జగన్ పరిపాల చేస్తున్నాడని అన్నారు సంక్షేమ పథకాలతో ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని అన్నారు ప్రతి ఇంటికి గడప వద్దకు పాలన అందిస్తున్నామని సంక్షేమ పథకాలు ఇంటింటికి అందిస్తున్నామని తెలిపారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు 12వ వార్డులో కోట్ల రూపాయల నిధులతో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమణారెడ్డి సుజాత పాల్ నేలటూరి మురళి, తలారి నాని, హాలీవుడ్ చెప్పు షాప్ రెడ్డి పుష్ప రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు న్యాయం చేయాలి: ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు







పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణ ఏ ఐ ఎస్ ఎఫ్ నిర్మాణ మహాసభను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆదివారం పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు రాంబాబు విచ్చేసి ఎఐఎస్ఎఫ్ పతాకావిష్కరణ చేశారు.. రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జీ బిలాల్, మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో వసతులు కల్పించాలని కలెక్టరేట్లో వద్ద రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా లేదని వాపోయారు, కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పేద విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోకపోతే ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా బంద్ కు పిలుపునిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుగా వీరేంద్ర నాయక్, వాగ్గే నాయక్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ ప్రెసిడెంట్ మీర్జా, మధు, సాయి, ఉమరా,రాజా, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన లక్ష్మి గానాఅమృతం



గుడివాడ : ఎంతో మందిలో దాగి ఉన్న గానాన్ని వెలికి తీసేందుకు ఏర్పాటు చేసిన లక్ష్మీ గానామృతం అద్భుతాంగా ఉందని కళాకారుల సమైఖ్య అధ్యక్షుడు విన్నకోట బుజ్జి అన్నారు. ఆదివారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో లక్ష్మీగానామృతం ఆధ్వర్యంలో సినీ పాటల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటకలోని గాయకులు పాల్గొన్ని వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమ ఆర్గనైజర్ వెంకటలక్ష్మి సతీష్లు గాయని గాయకులను సత్కరించారు, అనంతరం కళాకారుల సమైక్య ఆధ్వర్యంలో గాయని గాయకులకు బహుమతులు అందజేసి, సమైఖ్య సభ్యులు నెలవారి వృద్ధాప్య పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ గాయని విజయవాడకు చెందిన ఉషారాణి పాడిన పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సమైఖ్య సభ్యులు లోయ రాధాకృష్ణ, సుఖమంచి మల్లిక్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభాస్ పవర్ వల్లే ఈ భారీ ట్రెండ్ సాధ్యమైంది

సూటిగా చెప్పు సుత్తి లేకుండా అన్నది ఇప్పటి సినీ ఫార్ములా. అందుకు తగ్గట్టుగానే ఎంత పెద్ద కథనైనా కోసేసి.. రెండున్నార గంటలకు కాస్త అటు ఇటుగా సినిమాలను తెరకెక్కిస్తున్నారు దర్శక నిర్మాతలు. కానీ దర్శక ధీరడు రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' సిరీస్తో ఆ ఫార్ములన్నింటినీ పక్కన పెట్టి.. ఈ రెండు భాగాల ట్రెండ్కు శ్రీకారం చుట్టారు. ఆయన తనదైన స్టైల్లో కథను రసవత్తరంగా చూపించి భారీ సక్సెస్ను అందుకున్నారు. దీంతో ఒక్కసారిగా సౌత్ ఇండస్ట్రీ రూపురేఖలు మారిపోయింది. భారీ చిత్రాలను తీయాలని కలలు కనే దర్శకులకు జక్కన్న స్ఫూర్తిగా నిలిచారు. ఇక అదే బాటలో వచ్చిన 'కేజీయఫ్' సిరీస్ కూడా ఇదే ఫార్ములాను ఉపయోగించి ఓ బలమైన కాన్సెప్ట్తో సౌత్ ఇండస్ట్రీని షేక్ చేసింది. రెండు భాగాలుగా తెరకెక్కి అద్భుత విజయాన్ని అందుకున్న ఈ సినిమా త్వరలో మూడో పార్ట్ కూడా రానున్నట్లు టాక్ నడుస్తోంది. ఇటువంటి సినిమాలకు దక్కిన ప్రేక్షకాదరణతో చిత్రసీమలో పాపులరైన స్టోరీ టెల్లింగ్ విధానంలో కొత్త మార్పులకు నాంది పలికినట్టైంది. దీంతో నిర్ణీతమైన నిడివిలో చెప్పలేని పెద్ద కథల్ని.. పలు భాగాలుగా విడగొట్టి తెరకెక్కించడం ఓ పెద్ద ట్రెండ్గా మారిపోయింది. ఇటీవలే తమిళ దర్శకుడు మణిరత్నం 'పొన్నియిన్ సెల్వన్' సిరీస్ను రెండు భాగాలుగా రూపొందించి.. అక్కడి చిత్రసీమలో భారీ హిట్ను అందుకున్నారు. ఇందుకు స్ఫూర్తి మన దర్శక ధీరుడు రాజమౌళి అంటూ ఆయన పలు సందర్భాల్లో ఎంతో గొప్పగా చెప్పుకొచ్చారు. అయితే ఒకప్పుడు స్టార్ హీరోల చిత్రాలకే పరిమితమైన ఈ సిరీస్ ట్రెండ్ను.. ఇప్పుడు అందరు హీరోలు అందిపుచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో చిత్ర సీమలో త్వరలో ఎన్నో చిత్రాలు పలు భాగాలుగా వచ్చేందుకు రెడీ అవుతున్నాయి. ఎంతమంది హీరోలు ఈ ట్రెండ్ను అందిపుచ్చుకున్నా.. ఈ ట్రెండ్ మొదలైంది మాత్రం హీరో ప్రభాస్తోనేని చెప్పాలి. జక్కన్న రూపొందించిన బాహుబలి 1లో ప్రభాస్ నటనకు కనెక్ట్ అయిన ప్రేక్షకులు రెండు భాగం కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూశారు. కథ పరంగా బాగున్నప్పటికీ దర్శక ధీరుడు తెరకెక్కించిన తీరుతో పాటు ప్రభాస్ యాక్టింగ్ ఈ సినిమాకు హైలైట్గా నిలిచింది. ఇప్పుడు ఆయన నటిస్తున్న కొత్త భారీ బడ్జెట్ చిత్రాలు 'సలార్' 'ప్రాజెక్ట్ కె' కూడా రెండు భాగాలుగానే తెరకెక్కనున్నాయి. అంటే ఒకరకంగా చెప్పాలంటే ప్రభాస్తో పాటు ఇతర స్టార్ హీరోలు.. ఇలా మల్టీ పార్ట్గా సినిమాలు చేసేందుకు ఆసక్తి చూపడం వల్లే.. దర్శకులు తమ ఊహలు క్రియేటివిటీ పరిధిని పెంచి.. భారీ స్థాయిలో సినిమా స్కేల్ స్పాన్ను పెంచుతున్నారు. అయితే ఈ మల్టీ పార్ట్స్ ఫార్ములా ఒక్కటే సరిపోదు.. సినిమా బాగా ఆడాలంటే.. వాటికి మంచి విజువల్స్తో పాటు ఆకట్టుకునే కథా కథ చెప్పే విధానం రసవత్తరంగా ఉండాలి. అయితే బాలీవుడ్ మాత్రం ఈ ఫార్ములాను సక్సెస్ చేయడానికి ఇంకా ప్రయత్నిస్తునే ఉంది. ఓ వైపు టైగర్ ష్రాఫ్ హృతిక్ రోషన్ నటించిన 'వార్' మూవీ సిరీస్ రూపొంలో వచ్చినప్పటికీ.. అవి బాలీవుడ్కే పరిమితమయ్యాయి. ఇక 'బ్రహ్మాస్త్ర' కూడా సిరీస్ ఫార్ములాను ఉపయోగించింది. తొలి భాగం డీసెంట్ టాక్ను అందుకోగా.. ఇప్పుడు దానికి సీక్వెల్స్ చిత్రీకరణ మొదలైంది. మరి ఇవి ఏ మేరకు ఆకట్టుకుంటాయో..




## "ప్రాజెక్ట్ కే" టైటిల్ ఇదేనా.?




ఇప్పుడు పాన్ ఇండియా సినిమా దగ్గర హాట్ టాపిక్ గా నడుస్తున్న రెండు టాప్ మోస్ట్ చిత్రాలు కూడా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వే ఉన్నాయి అని చెప్పాలి. కాగా ప్రభాస్ అయితే హీరోగా నటిస్తున్న సలార్ ఇంకా ప్రాజెక్ట్ కే చిత్రాలు ఏదొక ఇంట్రెస్టింగ్ అంశంతో ఇప్పుడు చర్చగా మారుతూ ఉండగా ప్రాజెక్ట్ కే ని అయితే పాన్ వరల్డ్ హైప్ ని మేకర్స్ తీసుకొస్తున్నారు. అయితే మెయిన్ గా అసలు ఈ సినిమా టైటిల్ ఏంటి అనేది మొదటి నుంచి కూడా సస్పెన్స్ గా మారగా ఇపుడు టైటిల్ పై చాలానే ఇంట్రెస్టింగ్ మాటలు వినిపిస్తుండగా వాటిలో అయితే "ప్రాజెక్ట్ కల్కి" అనేది బాగా హైలైట్ అయ్యింది. అయితే ఈ సినిమా కాన్సెప్ట్ అనుగుణంగా ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ టైటిల్ వైరల్ గా మారింది. మరి ఆ టైటిల్ నే "ప్రాజెక్ట్ కాలచక్ర" అట. మరి ఈ చిత్రం గతం, భవిష్యత్తుకి సంబంధించిన కాన్సెప్ట్ ఉంటుంది అని రివీల్ అయ్యింది. మరి ఈ టైటిల్ కూడా దానికి సెట్ అయ్యేలా ఉందని చెప్పాలి మరి ఇంతకీ మేకర్స్ ఏ టైటిల్ ని అయితే లాక్ చేసారో వేచి చూడాలి.

## "బ్రో" ఫస్ట్ సింగిల్ కి మిక్స్డ్ రెస్పాన్స్!





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అలాగే యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ లు ప్రధాన పాత్రల్లో దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న లేటెస్ట్ డివోషనల్ ఎంటర్టైనర్ చిత్రం "బ్రో ది అవతార్". మరి టీజర్ వచ్చిన మంచి అంచనాలు అలా క్యారీ అవుతూ వస్తుండగా సినిమా ఫస్ట్ సింగిల్ కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ సాంగ్ ని అయితే ఎట్టకేలకు మేకర్స్ నిన్న రిలీజ్ చేయగా ఇది మాత్రం బాగా ఎగ్జైటెడ్ గా ఉన్న ఫ్యాన్స్ కి అంత కిక్ ఇవ్వలేదు అనే చెప్పాలి. ఒక్క పవన్ లుక్స్ వరకు సాంగ్ లో హైలైట్ కాగా వినడానికి వెంటనే చార్ట్ బస్టర్ రేంజ్ లో అయితే ఈ సాంగ్ లేదనే చాలా మంది ఫ్యాన్స్ సోషల్ మీడియాలో అంటున్నారు. దీనితో పవన్ థమన్ కాంబినేషన్ పై ఉన్న అంచనాలు పైగా వారి ఫస్ట్ సింగిల్ అంటే ఇన్స్టంట్ హిట్ అనేది కొంచెం తగ్గింది అని చెప్పాలి. అయితే ఈ సినిమా విషయంలో ఈ ఒక్క సాంగ్ పక్కన పెడితే ఆల్రెడీ బ్యాక్గ్రౌండ్ స్కోర్ కి హిట్ ట్యూన్ ని థమన్ ఇచ్చేసాడు. మోషన్ పోస్టర్ టీజర్ లో విన్న ట్యూన్ కోసం అయితే చాలా మంది ఎదురు చూస్తున్నారు. మరి ఇది వచ్చాక మంచి హైప్ రావచ్చు.

## అమ్మనాన్నలు తలదించుకునేలా చేసా! నాగశౌర్య




యంగ్ హీరో నాగశౌర్య కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఛలో సినిమాతో నటుడిగా బాగా పాపులర్ అయ్యాడు. ఆ తర్వాత చాలా సినిమాలు చేసాడు గానీ ఆశించిన ఫలితాలు రాలేదు. అయితే పరాజయాల నేపథ్యంలో పడిన కొన్ని తప్పటడుగులు గురించి ఓ సందర్భంలో గుర్తు చేసుకున్నాడు. తను చేసిన తప్పుల కారణంగా తన తల్లిదండ్రులు తల దించుకున్నారని అన్నారు. అలా పేరెంట్స్ తల దించుకున్నా ఇచ్చిన మాటకు కట్టుబడ్డాను అన్న తృప్తి మిగిలిందన్నాడు. మరి ఎందుకు అలా తలదించుకునేలా చేయాల్సి వచ్చింది. ఏ సినిమా అతన్ని అంతగా ఇబ్బంది పెట్టిందో? వివరాల్లో వెళ్తేనే గానీ క్లారిటీ రాదు. ఛలో తర్వాత కణం అమ్మమ్మగారిల్లు సినిమాలు చేసాడు. అవి పెద్దగా ఆడలేదు. ఆ తర్వాత నర్తనశాల అనే మరో సినిమా చేసాడు. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాని శ్రీనివాస్ చక్రవర్తి తెరకెక్కించాడు. నాగశౌర్య సొంత బ్యానర్ ఐరా క్రియేషన్స్ లోనే నిర్మాణం జరిగింది. సినిమాకి బడ్జెట్ భారీగానే కేటాయించి చేసారు. అయితే ఈ సినిమా పరాజయం చెందింది. కానీ ఈ సినిమా ఫ్లాప్ గురించి నాగశౌర్యకి రిలీజ్ కి ముందుగానే తెలుసుట. కానీ దర్శకుడికి ఇచ్చిన మాట కోసం ఆ సినిమా చేసినట్లు తెలిపాడు. ఆ మాట నిలబెట్టుకోకపోతే ఉన్నా ఒకటే పోయినా ఒకటేఅన్న ఉద్దేశంతో కెరీర్ గురించి ఆలోచించకుండా మాట కోసం కట్టుబడి ఆ సినిమా చేసినట్లు తెలిపాడు. అందుకే ఆ తప్పు చేయాల్సి వచ్చింది. కానీ నేను చేసిన తప్పుకి అమ్మనాన్నలు తలదించుకున్నారు. కానీ మాట నిలబెట్టుకున్నాను అన్న సంతృప్తి కలగింది అన్నాడు. నాగశౌర్య సినిమా ప్రయాణంలో ఆయన తల్లిదండ్రులు.. పెదనా న్నలు.. చిన్నాన్నలు అంతా ఇన్వాల్వ్ అవుతుంటారు. ముఖ్యంగా వాళ్ల అమ్మగారు యంగ్ హీరో కెరీర్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుం టారు. అన్నీ ఆమె దగ్గరుండి చూసుకుంటారు. కుమారుడి సక్సెస్ కోసం ఆకుటుంబంతో పాటు తల్లి వ్యక్తిగతంగా కష్టపడుతుంటారు. నాగశౌర్య నిర్ణయాల వెనుక వాళ్ల మదర్ ఉంటారు అని ఎప్పటి నుంచో వినిపిస్తున్నదే.

## 'ఏజెంట్' ఓటీటీ.. ఇది పరిస్థితి





అక్కినేని యువ హీరో అఖిల్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలో చేసిన ఏజెంట్ మూవీ ఎంత పెద్ద డిజాస్టర్ అయ్యిందో అందరికి తెలిసిందే. అనిల్ సుంకర ఈ చిత్రంతో కెరియర్ లో భారీ నష్టాన్ని చవిచూశారు. అఖిల్ నటించిన మొదటి మూవీ అఖిల్ కంటే ఏజెంట్ అతిపెద్ద డిజాస్టర్ అని చెప్పాలి. ఈ మూవీ ఫెయిల్యూర్ నిర్మాత అనిల్ సుంకరని భాగా డిస్టర్బ్ చేసింది. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మరోసారి ఏజెంట్ ఫెయిల్యూర్ తర్వాత తాను ట్వీట్ చేయడానికి కారణాలు చెప్పారు. స్క్రిప్ట్ లేకుండా సినిమా చేయడం వలన తాను ఎంత నష్టపోయానో అందరికి తెలియాలని మరొకరు తనలా దెబ్బతినకూడదు అని ట్వీట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీ డిజిటల్ రైట్స్ ని సోనీ లీవ్ ఛానల్ తీసుకుంది. మే 19న రిలీజ్ చేయనున్నట్లు ఎనౌన్స్ చేశారు. ఎందుకనో తరువాత స్ట్రీమింగ్ వాయిదా పడింది. రెండు మూడు సార్లు రిలీజ్ డేట్ చెప్పి మరి స్ట్రీమింగ్ ఆపేశారు. దీనిపై నిర్మాత అనిల్ సుంకర క్లారిటీ ఇచ్చారు. ఓటీటీ స్ట్రీమింగ్ కి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేవని చానల్ అంతర్గత సంబంధమైన విషయాల కారణంగా మూవీ లేట్ అవుతుందని చెప్పారు. ఇదిలా ఉంటే తాజాగా వినిపిస్తోన్న సమాచారం ప్రకారం ఏజెంట్ మూవీ సోనీ లీవ్ స్ట్రీమింగ్ శాశ్వతంగా ఆగిపోయిందనే టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాని స్ట్రీమింగ్ చేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని భావించి ఆపేసినట్లుగా ఇండస్ట్రీ వర్గాలలో చెప్పుకుంటున్నారు. అయితే చాలా డిజాస్టర్ సినిమాలు ఓటీటీలో రిలీజ్ అవుతున్నాయి. కాని ఏజెంట్ సినిమా మాత్రం ప్రేక్షకుల ముందుకి రావడం లేదు. మొత్తానికి అఖిల్ కి ఏజెంట్ మూవీ సిల్వర్ స్క్రీన్ మీదనే కాకుండా ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ ఛానల్స్ లో కూడా ఊహించని పరాభవం మిగిల్చింది అని చెప్పొచ్చు. సురేందర్ రెడ్డి లాంటి స్టార్ దర్శకుడి నుంచి వచ్చి డిజిటల్ స్ట్రీమింగ్ కి కూడా నోచుకోలేకపోయిన సినిమాగా ఏజెంట్ మూవీ చరిత్రలో నిలిచిపోతుందేమో చూడాలి.

## ఫుల్ స్వింగ్ లో "సలార్" కి ఈ పనులు.!




పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన లేటెస్ట్ భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్". మరి మొన్ననే వచ్చిన సాలిడ్ టీజర్ కట్ తో మరింత హైప్ ని రేపిన ఈ చిత్రం ఈ రెస్పాన్స్ తో నెక్స్ట్ బిగ్ ట్రీట్ ట్రైలర్ కి కూడా మేకర్స్ ముహూర్తం ఫిక్స్ చేసేసారు. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమాపై లేటెస్ట్ అప్డేట్ ఒకటి తెలుస్తుంది. ప్రస్తుతం మేకర్స్ అయితే సినిమా తాలూకా మ్యూజిక్ వర్క్స్ లో అయితే బిజీగా ఉన్నారు. మరి ఈ పనులు చెన్నై లో అయితే జరుగుతుండగా సంగీత దర్శకుడు రవి బస్రూర్ అలాగే తన టీం అయితే ఫుల్ స్వింగ్ లో సలార్ బ్యాక్గ్రౌండ్ స్కోర్ అలాగే సౌండ్ మిక్సింగ్ పనులు చేస్తున్నారట. మరి ఈ చిత్రానికి వన్ ఆఫ్ ది బెస్ట్ సౌండ్ ఇంజనీర్ రాజకృష్ణన్ అయితే వర్క్ చేస్తున్నట్టుగా మేకర్స్ కన్ఫమ్ చేసారు.


జై భీమ్




రిజర్వేషన్స్ కావాలా....?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కావాలా....?
ఆలోచించండి!
➤ 1951 లో ఇండియా జనాభ 37 కోట్లు
➤ 2021 ఇండియా జనాభా 139 కోట్లు
➤ 2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO) వారు కులాల జనాభా నిష్పతి
BC 41%, SC 20%, ST 9%, OC 30%
➤ ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్
BC 27%, SC 15.5%, ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి


Printed, Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.